ట్రాక్టర్లు
వ్యవసాయానికి & రోడ్డు నిర్మాణపు యంత్రములు
VB
వాల్కార్టు బ్రదర్సు

ఆంధ్రపత్రిక.

316581

మద్రాసు రేసులు
1946-47
డిశంబరు మీటింగు
24-12-46 మంగళవారము
"కిర్లాంపూడి కప్"

The Andhra Patrika, Madras. } Regd No 1118 Vol. 33 MONDAY 23rd December 1946 No. 223 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

ఆయారాష్ట్రాల సమ్మతితోనే రాష్ట్రకూట రాజ్యాంగ నిర్ణయం

అంతర్జాతీయ రాజకీయాల్లో భారతదేశస్థితి దృఢతరంగా ఉన్నదనివిజయలక్ష్మిపండిట్ ప్రకటన

అమెరికాలో లీగ్ ప్రతినిధుల వింత ప్రచారవిమర్శ

న్యూఢిల్లీ, డిశంబరు 21: సమష్టిరాజ్య సమితికి భారతప్రతినిధివర్గ నాయకురాలుగా వెళ్లిన, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేటిసాయంత్రం, రాజ్యాంగపరిషత్తుక్లబ్బులో ప్రసంగిస్తూ సమష్టిరాజ్య సమావేశం నుండి తాను నెండువిషయాలు తెలుసుకోగలిగానని అన్నది.

"మొదటిది: అంతర్జాతీయ రాజకీయాల్లో భారతదేశపరిస్థితి చాలా దృఢతరంగా ఉందని, యీవిషయంలో భారతీయులు యితరదేశీయుల కేమాత్రమూ తీసిపోరని. రెండవది: ఇటీవల మనం ప్రకటించిన భారత విదేశాంగ రాజనీతిని, సమితికి హాజరైన అన్నిరాజ్యాలవారుబాగా ప్రశంసించిరి మనతో గాఢమైన స్నేహసంబంధాలు నెలకొల్పుకోవాలనికుతూహలపడుతున్నారని.

మనం యీ నికృష్టపరిస్థితుల్లో ఉన్నప్పటికీ, ప్రపంచరాజ్యాల సంపూర్ణ సానుభూతి పొందగలిగే అవృత్తం మనకు కలిగింది. మనకు స్వాతంత్ర్యం లభించినప్పుడు, ప్రథమప్రపంచ సంగ్రామానంతరం అభివృద్ధిపొందడానికి రష్యా తీసుకొన్న వ్యవధికన్నా యింకా తక్కువ వ్యవధిలోనే మనం అభివృద్ధి పొందగలం. ప్రస్తుతం మనం ఉన్న యీ దుర్భరపరిస్థితులు, అంతఃకలహాలు, భవిష్యత్తులో రానున్న పోరాటం, టీటిదృష్ట్యా చూస్తే, మనపట్ల విధ్వంస ప్రపంచరాజ్యాల సానుభూతి, సహకారాలను మనం యీలాగానే దృఢతరం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన స్వాతంత్ర్యపోరాటాన్ని ప్రపంచరాజ్యాలు అపార్థం చేసుకొన్నాయి. అసంతృప్తి గలిగిన కొందరు యీ పోరాటాన్ని సాగిస్తున్నారని అభిప్రాయం ప్రపంచదేశాల్లో కలిగింది. కాబట్టి ప్రపంచదేశాల సానుభూతిని సుహృద్భావాన్ని మనం త్వరగా గట్టిపరుచుకోవాలి. సమష్టిరాజ్యసమితిలో భారతదేశ, సాధించిన విజయం నిజంగా సమితివిజయమే. కొన్నివిషయాల్లో చర్చలలో మనమే దారి చూపించగలిగాము. భారతప్రతినిధివర్గం సమితికి ప్రతిపాదించిన ప్రతివిషయాన్ని నాశనంచేయాలని బ్రిటిష్ విశ్వప్రయత్నంచేసింది. ముందు భారతదేశాన్ని పొగడుతూ, చివరకి అంతఃకలహాల ప్రసక్తితో భారతదేశ పటాన్ని బ్రిటను సమితిలో చిత్రించేది. కాని మొదట్లో బ్రిటను సైంధవపాత్ర మనల్ని కొంచెం యిబ్బంది పరచినా తరువాత దానిని నిర్జించకలిగాం. భారతదేశం అస్వతంత్రమైనా ప్రస్తుత ప్రజాప్రతినిధి ప్రభుత్వం స్వతంత్ర భారతప్రభుత్వం గాగపోయినా, భారత ప్రజావాణికి మేము ప్రతినిధులమనియు యిష్టమైన పంథాను మేమన సరించగలమని మొదట్లోనే మేము స్పష్టీకరించాము. సమితిసమావేశంలో భారతదేశాన్ని బలపరచిన దేశాలను ప్రశంసిస్తూ, పోలండు రష్యా, ప్రాచ్యదేశాలు మొదలగు విభారతదేశకృషికి అమోఘంగా తోడ్పడ్డాయని ఒక్క టర్కీ ప్రతినిధులతోతప్ప మిగతా ప్రాక్ ప్రతీచీదేశాల ప్రతినిధులతో సన్నిహిత సంబంధా లేర్పరచుకో గలిగామని పండిట్ అన్నది.

అమెరికాలో బీగం షానవాజ్ ఇస్పహానీసాగిస్తున్న హిందూవ్యతిరేక విష్ప్రచారాన్ని ఖండిస్తూ పండిట్ యిలా అన్నది. "సన్నిహిత భవిష్యత్తులో భయానక పోరాటం భారతదేశంలో సంభవించ గలదని, ముస్లిం మైనారిటీని హిందూ మెజారిటీ త్రొక్కివేస్తోందని వీరు చెబుతున్నారు. అదృష్టవశాత్తు, అమెరికావారు అంతఃకలికగా మోసగింపబడేవారు కారు. ఈవిష ప్రచారం మా సజాతీయ గౌరవానికి ముప్పుతెస్తుంది. ఈచభకగోపాల స్వామిఅయ్యంగారుఅధ్యక్షతనహించార.

'ప్రొసీజర్ కమిటీ' తయారుచేసిన నిబంధనల వివరణ

ముసాయిదా రాజ్యాంగంపై రాష్ట్ర శాసనసభలు, సంస్థానాలు అభిప్రాయం చెప్పడానికి అవకాశం

రాజ్యాంగపరిషత్తు రహస్య సమావేశంలో చర్చిస్తున్న అంశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 21: స్వదేశసంస్థానాల ప్రాతినిధ్యాన్ని గురించి రాయబారాలు జరపవలసిన సంప్రతింపుల సంఘం స్థాపన విషయమై కె. ఎం. మున్షీగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి కే సంతానంగారు నేటి పరిషత్సమావేశంలో ఒక సవరణను ప్రతిపాదించారు. రాజ్యాంగపరిషత్తు ఏర్పాటుచేసే ఏకమిటీకి అంతిమనిర్ణయాలను చేసే అధికారం వుండకూడదనీ, ప్రతికమిటీ సిఫార్సులపైనా అంతిమ నిర్ణయాధికారం పరిషత్తుకే వుండవలెననీ పంతానంగారి సవరణ సారాంశం.

ఆదిమనివాసులప్రతినిధి జైపాల్ సింగ్ గారు సంప్రతింపులసంఘంలో ఒక ఆదిమనివాసికి ప్రాతినిధ్యం వుండడం అవసరమని ఒక సూచన చేశారు.

ఈ సవరణలను పండిట్ నెహ్రూ, బి జి. ఖేర్, డాక్టర్ పంజాబ్ రావు గారలు ప్రతిఘటించారు.

మున్షీగారు ప్రతిపాదించిన సంప్రతింపుల సంఘం చేసేపని, పరిమితమైట్టిదే కాబట్టి, అందులో వర్గప్రాతినిధ్యం వుండవలెననే సమస్యను తీసుకరా నవసరం లేదని బి జి. ఖేర్‌గారన్నారు. ఈ కమిటీలో పనిచేయడానికి సూచించిన సభ్యులు అందరూ ఒక్క బ్రిటిష్ఇండియా ప్రజల క్షేమం విషయంలోనే గాక, స్వదేశసంస్థాన ప్రజల క్షేమం విషయంలో కూడా శ్రద్ధతీసికోవడంలో గణుతికెక్కిన వారేనని కూడా ఖేర్ గారు పేర్కొన్నారు.

సంప్రతింపుల సంఘం జరిపే రాయబారాల ఫలితం ప్రయోజనకరంగా పరిషత్తులో చర్చకు వస్తుందనే అంశం ఈ తీర్మానంలోనే వున్నది కాబట్టి సంతానంగారు తమ సవరణను ఉపసంహరించుకోవడం మంచిదని కూడా ఖేర్ గారు తెలియజేశారు.

నెహ్రూ సమర్థన

మున్షీ ప్రతిపాదించిన తీర్మానలక్ష్యం స్పష్టంగా బహు పరిమితమైనదని, రాజ్యాంగ పరిషత్తులో స్వదేశసంస్థానాల ప్రతినిధులకు ఏవిధంగా ప్రాతినిధ్యాన్ని నిర్ణయించవలసన్నదే ఈ కమిటీ కర్తవ్యమనీ పండిట్ నెహ్రూ మున్షీ తీర్మానాన్ని బలపరుస్తూ ఇలా ఉపన్యసించారు:

"సంస్థానాలు అసంఖ్యాకసమస్యలలో కూడుకున్నవనే విషయం తేటతెల్లమే. మిగతా భారతదేశంలో మనకున్న సమస్యలేగాక, అదనంగా మరికొన్ని సమస్యలుకూడా స్వదేశసంస్థానాలకు వున్నవి. ప్రస్తుతం చిక్కు ఏర్పడిన ఒకటి రెండు సంస్థానాల పేర్లను మాత్రమే లాహిరీగారు పేర్కొన్నారు. సంస్థానాల అతరంగిక వ్యవస్థను గురించి ఈ కమిటీ ఏవిధమైన ప్రమేయాన్నీ పెట్టుకోవలసిన అగత్యంలేదు. సంస్థానప్రతినిధులు రాజ్యాంగపరిషత్సమావేశానికి హాజరైన తర్వాత ఈ విషయాన్ని పరిశీలించడం జరగుతుందని ఆశిస్తున్నాను. నిమ్నజాతులవారికీ, ఆదిమవాసులకు ప్రాతిధ్యం వుండవలెనని సవరణలు ప్రతిపాదించినవారు ఈ కమిటీ పరిమితత్వాన్నే మరచిపోతున్నట్లు కనబడుతుంది. నిమ్నజాతుల ప్రత్యేకహక్కులను కాపాడడం అవసరమే కాని, ఆవిషయాన్ని గురించి ఈ కమిటీ ఆలోచించదనే సంగతి మరవవద్దు.

కేవలం సంస్థానాధీశుల సంప్రతింపుల సంఘంతోనే మనం సంప్రతించవలసివచ్చినందుకు విచారపడుతున్నానని కూడా స్పష్టంగా చెబుతున్నాను. సంస్థానాధీశులు నియమించిన సంప్రతింపుల సంఘంలో సంస్థానప్రజాప్రతినిధులుకూడా వుండవలసింది. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. సంస్థానాధీశులు స్వయమైన పరిచేయదలుచుకొన్నట్లయితే, కొంతమంది ప్రజాప్రతినిధులను తమ సంప్రతింపులసంఘంలో నియమించుకోవచ్చు. ఐతే, ప్రస్తుతపరిస్థితిలో దాన్నిగురించి మన మేమి పట్టుబట్టడానికి వీల్లేదు. సంస్థానాల తరఫున ప్రజలు ఎన్నుకునే ప్రతినిధులకు కూడా సాధ్యమైనంతవరకు ఈ పరిషత్తులో తగిన ప్రాతినిధ్యం సాధించాలనే మనం కోరుతున్నాము. ఆపదను వచ్చినప్పుడు దాన్ని గురించి మనం పట్టుదల చూపితీరాలి ఎక్కడ ప్రాతినిధ్యం వహించినప్పటికీ వారితో సంప్రతించబోవడంలేదని మనం భీష్మించడానికి వీల్లేదు. అందువల్లనే నరేంద్రమండలి స్థాపించిన సంప్రతింపుల సంఘంతోనే గాక, సంస్థానాల తరఫున ఏ ఇతర ప్రతినిధులు వచ్చినా వారితో రాయబారాలు జరుపుతామని మనం ఈ తీర్మానంలో చెప్పివున్నాము. ఈ అంశాన్ని పురస్కరించుకొని, తదితర ప్రతినిధులతో కూడా సంప్రతించడానికి మనకు అవకాశం ఏర్పడుతుంది.

సంస్థానాల ప్రాతిధ్యాన్ని ఏర్పాటు చేయడంలో కలుగుతున్న కొన్ని చిక్కులను గురించి తెలుపుతూ, హైదరాబాదులాంటి సంస్థానానికి న్యాయంగా దాని జనాభాసంఖ్యనుబట్టి ఎక్కువ ప్రాతినిధ్యం వుండడం అవసరమని నెహ్రూ అన్నాడు. "కొన్ని పెద్ద సంస్థానాలకు రెండు, మూడు, నాల్గు స్థానాలు రానప్పుడు కాని మరికొన్ని సంస్థానాలకు జోబాబోటిగా వొక్కొక ప్రతినిధే వుండవచ్చు. మిగతా సంస్థానాలన్నీ ఏకో ఒక పద్ధతిమీద ఏకమైపోతేగాని, లేక ఒక్కొక్కటిగా తమ ప్రతినిధులను, వాటికి ఒక్కొక ప్రతినిధి కూడా వుండడు

సంస్థానప్రతినిధులు కూడ హాజరైన తర్వాతే, ఈ సమస్యలన్నీ మరొకప్పుడు పరిషత్తులో చర్చకు రాక మానవు. ఈ కమిటీచేసే సిఫార్సులపై అంతిమనిర్ణయం చేసేది నిస్సందేహంగా రాజ్యాంగపరిషత్తే. సర్వాధికారాలతో తమ ప్రత్యేక ప్రతినిధులు చేసే ఒప్పందాలను మామూలు పరిస్థితులలో ఏదేశమూ తోసివేయడానికి వీల్లేదనే విషయాన్ని జ్ఞాపకం వుంచుకోవాలి. ఈ ప్రతినిధులు ఏదో ఒక ప్రధానమైన నియమానికి విరుద్ధంగా ప్రవర్తించినప్పుడుగాని, మూడోపక్షంవారు జోక్యం కలిగించుకున్నప్పుడు గాని అది ఒప్పందాలను తోసివేయవలసి వచ్చేమాట నిజం."

డాక్టర్ పంజాబు రావు దేశముఖ్ గారు రాజ్యాంగపరిషత్తు నియమిస్తున్న ఈ కమిటీ యథేచ్ఛగా ప్రవర్తించడానికి అధికారం వుండడం అవసరమని వాదించారు. సంస్థానాల తరఫున రాయబారాలు జరపడానికి సంస్థాన ప్రజాప్రతినిధులకే

(2 వ పేజీ చూడుడు)

"యూరపుప్రజలు తమహృదయాలను హింసావిరహితం చేసుకుంటేనే శాంతిలభ్యం"

ఫ్రెంచి విలేఖరికి గాంధీజీ సలహా



శ్రీరామ్‌పూరు, డిసెంబరు 20: "ఐరోపాఖండ ప్రజలు హింసావలంబనలేయెయుండిన యెడల వారు నాశమైపోవుట నిశ్చయము.' అని ఫ్రెంచి పత్రికా రచయిత రేమండ్ కార్టరు అడిగిన ప్రశ్నలకు సమాధాన మొసంగుచు నేటి మధ్యాహ్నము గాంధీమహాత్ముడు ప్రకటించెను. ప్యారిసు మాటిన్ అన్నదు ఫ్రెంచి పత్రికల సంపాదకుడగు రామండ్ కార్టరు యిప్పుడు ప్రపంచ పర్యటనము గావించుచున్నాడు. సెయిగను జెట్లుచు యిచ్చటికి వచ్చి గాంధిమహాత్ముని దర్శన భాగ్యము పొందెను.

కార్టరు గాంధిమహాత్మునితో 15, 20 నిమిషముల పాటు సంభాషించెను. రాగానే ఆయనను గాంధిమహాత్ముని గదిలోనికి తీసికొనివెళ్లిరి. మహాత్ము డప్పుడు ప్రకృతి చికిత్సపొందుచుండెను. మట్టికట్లతో మహాత్ముడు చూచుటకు వికృతముగానుండెను. ఈ స్థితిలో మీరు మహాత్ముని కలిసికొనగోరుచున్నారా యని యడుగగా" కలిగికొనగోరుచున్నాను" అని కార్టరు సమాధానమొసంగెను.

రేమండ్ కార్టరు గదిలోనికి ప్రవేశింపగానే గాంధిమహాత్ముడు ఫ్రెంచి భాషలో కుశలమా యని ప్రశ్నించెను. ఫ్రెంచిభాషలో తన్నాహ్వానించుట కార్టరుకు ఆశ్చర్యము సంతోషము కలిగించెను. విద్యార్థి దశలో తాను విక్టర్ హ్యూగో రచయించిన కొన్ని గ్రంథములు చదివియుండెనని, లామిస్రాబిలా నవలయందలి జీన్ వాల్జీను ప్యారిసువీధులలో ప్రాకివెళ్లు దృశ్యము తన కింకను జ్ఞాపకముండెనని గాంధిమహాత్ముడు చెప్పెను. ప్రపంచ భోగములలో వాటి లేని మహానగరము, క్రొత్త క్రొత్తఫ్యాషన్లకు, భోగములకు ప్రసిద్ధి గాంచిన నగరము, ప్యారిసు మధ్యభాగమున అతి బీదలమురికిగూడెము లుండుట అత్యంత శోచనీయమని మహాత్ము డనెను.

ఐరోపా ప్రస్తుత స్థితి

ఐరోపా ప్రస్తుత స్థితిగూర్చి మీ భావములేమి? అని కార్టరు ప్రశ్నింపగా మహాత్ము డిట్లు సమాధాన మొసంగెను:—

"ఐరోపా ప్రజలు శాంతి విషయమై మాట్లాడుదురుగాని హృదయములో వారు యుద్ధమును గూర్చియే తలపోయుచుందురు. ఐరోపా ప్రజలు తమ హృదయములను హింసా విరహితమైన వానినిగా చేయువరకు శాంతి యేర్పడదు."

గత యుద్ధము ప్రారంభమైనప్పుడు గాంధిమహాత్ముడు చెప్పిన మాటలు ఈ సందర్భమున జ్ఞాపకము చేయదగును. ఐరోపాఖండ ప్రజలు తమ పద్ధతిని మార్చుకొనకపోయిన యెడల ఆ యుద్ధము ఘోరతరమయిన మానవ ప్రపంచ మహాసంగ్రామమునకు ఉపక్రమణికయగునని ఆయన చెప్పియుండెను.

రేమండ్ ప్రశ్న: ఐరోపాఖండము నందలి మేము హింసలో పుట్టి పెరిగితిమి. ఇట్టి మేము అహింసా వలంబులమగుదుమని మీ రెట్లు ఆశించెదరు?

మహాత్ముడు: "ఇదివరకువలె యికమీద గూడ మీరు హింసావలంబులుగా నుండిన యెడల మీరు నాశమగుట నిశ్చయము. ఐరోపాలో జరిగిన దేమనగా, హిట్లరిజము అంతకంటె యెక్కువదైన హిట్లరిజము చేత నాశము చేయబడినది. ఇది దానికంటె ఘోరమయిన దానిచే నాశము గావింపబడును. ఇట్లే నిరంతరముగా జరుగుచుండును."

దీనికి ప్రతిక్రియ క్రొత్తకమైన విద్యావిధానమా? అని రేమండ్ అడుగగా కూతన ప్రపంచ స్థైర్యస్థితి సృష్టించుటకుగాను కొత్తరకమైన విద్యను ప్రవేశపెట్టవలెనని మహాత్ము డనెను. మహాత్ముడు ఆల్ డాన్

(2 వ పేజీ చూడుడు)

దేశాన్ని విభజిస్తేబ్రిటిష్‌వారిని త్వరగా సాగనంపవచ్చునని లీగ్‌అధ్యక్షుడు జిన్నాగారి నమ్మకం



కరాచి, డిసెంబరు 21: "మే 16 అమాత్యత్రయ ప్రకటనకు డిశంబరు 6 తేదీ బ్రిటిష్ ప్రభుత్వ వ్యాఖ్యానాన్ని, కాంగ్రెసు ఆసందిగ్ధంగా ఆమోదిస్తేనే తప్ప, లీగ్ కౌన్సిల్ సమావేశాన్నేర్పాటు చేసి, మా పూర్వ నిర్ణయాన్ని మార్చుకోవడానికి వీల్లేదు" అని లీగు అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నా యీ మధ్యాహ్నం యిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఉద్ఘటించాడు.

డిశంబర్ 6 వ తేదీ నాటి బ్రిటిషు ప్రభుత్వ వ్యాఖ్యానాన్ని ప్రాతిపదికగా తీసుకొని, రాజ్యాంగ పరిషత్తులో చేరవచ్చా లేదా అన్న విషయాన్ని నిర్ణయించేందుకై లీగ్ కౌన్సిల్ సమావేశాన్ని యేర్పాటు చేయడానికి జిన్నా సంసిద్ధుగా ఉన్నాడని, స్టాఫర్డు క్రిప్సు కాబోయే లార్డ్సు సభలో అన్నాడు. ఈ విషయమై మీ అభిప్రాయ మేమని ఒక విలేఖరి వేసిన ప్రశ్నకు పై విధంగా సమాధానం చెప్పుతు జిన్నా యింకా యిలాఅన్నాడు. "మీ రిప్పుడు చెప్పిన విధంగా సర్ స్టాఫర్డు క్రిప్స అనలేదు. డిశంబరు 6 బ్రిటిషుప్రభుత్వి వ్యాఖ్యానాన్ని కాంగ్రెసు స్పష్టంగా ఆమోదించే టంతవరకు లీగు కౌన్సిల్ సమావేశాన్నేర్పాటు చేయడానికి వీల్లేదని బ్రిటిషు ప్రభుత్వంతో నేను జరిపిన సంప్రదింపుల్లోను, ఇటీవల జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలోను స్పష్టంగా తెలియజేశాను. ఒకవేళ కాంగ్రెసు ఆమోదించే పక్షంలో లీగ్ వైఖరిని నిర్వచిస్తూ కౌన్సిల్ యేదో ఒక నిర్ణయాన్ని చేస్తుంది.

అస్సాంవిషయంలో మహాత్ము డిచ్చిన సలహా విషయమై మీ అభిప్రాయ మేమిటి? అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

"గాంధి అనేక సమయాల్లో, అనేక విధాలుగా మాట్లాడుతాడు. ఇప్పుడు

(2 వ పేజీ చూడుడు)

నవకాళీలో శాంతి నెలకొల్పుటకు మహాత్ముని పథకము

సతీశ్‌చంద్రదాస్‌గుప్తా వివరణము

కలకత్తా, డిసెంబరు 21: నవకాళీలో శాంతినెలకొల్పుటకు గాంధిమహాత్ము డు తయారుచేసిన పథకమునకు శ్రీ సతీశ్ చంద్రదాస్ గుప్తాగారు అధికారపూర్వకమగు వ్యాఖ్యానముగా వించిరి దాస్ గుప్తాగారు గాంధిమహాత్ముని ప్రియశిష్యులు. మహాత్ముని ఆశయములను సిద్ధాంతములను ఆచరణలో నుంచుటకు ఆయన నిరంతరముగా కృషి చేయుచుండెను. ప్రస్తుతం శ్రీరాంపూరు శాంతి పథకము పైతము మహాత్ముడిచే తయారుచేయబడి దాస్ గుప్తాచే ఆచరణయందుంచబడుచున్నది. శ్రీరాంపూరు చుట్టు ప్రక్కల 20 చదరపు మైళ్ల మేరలో ఈ పథకము అమలులో నున్నది. రామ్‌గంజి పోలీసుస్టేషను క్రింద నున్న అనేక గ్రామములలో 15 మంది శాంతి స్థాపన పరాయణులు 10 శాంతిదళములుగా పనిచేసి ఈ పథకమును అమలు చేయుచున్నారు.

గాంధిమహాత్ముని శాంతి పథకము నాలుగు సూత్రములపై ఆధారపడియున్నదని దాస్ గుప్తాగారు చెప్పిరి. 1. ఆధ్యాత్మికకృషి. 2. మానవుడు సమాజంగా మంచివాడనుభావము. ప్రేమ. 3. ధీరుల అహింస. "హిందూముహమ్మదీయ సఖ్యతకు అడ్డుగా నుండునది నిజముగా నేమియు లేదని స్థాపించుట ఈ శాంతిరాయబారముయొక్క ఉద్దేశ్యమై యున్నది. హిందూమైనారిటీకి ధైర్యం కలుగజేయుటదుర్మార్గులకు పశ్చాత్తాపము కలుగజేయుట ఈ శాంతి రాయబార ఆశయములైయున్నవి. హిందువులకు భయము, మహమ్మదీయులకు ద్వేషభావము వుండువరకు ఐకమత్య మేర్పడజాలదు. ఇకముందు కొంతెతనమునకు యెట్టి అవకాశము లేకుండునట్లు ఈ ప్రాంతముల సంక్షుభిత వాతావరణమును సంపూర్ణముగా మార్చవేయవలెను' అని దాస్ గుప్తాగారనిరి.

ఈపని సాధించవలసిన విధము గూర్చి ఆయన యిట్లనెను:-"శాంతి స్థాపనమునకై కృషిచేయు వర్కర్లు సత్యము, ప్రేమ, అహింస అను పరమ ధర్మములను మనోవాక్కాయకర్మముల అనుష్ఠించువారుగానుండవలెను. అల్లరులు జరిగిన ప్రాంతములలో వారు నివసించి, దుర్మార్గులతో సహా అందరితోను ఏకోదరులవలె మెలంగవలెను. శాంతి స్థాపనమునకై కృషి చేయు వర్కరును యెవ్వరైనను కొట్టెదరనుకొనుడు. లేదా పొడిచెదరను

(2 వ పేజీ చూడుడు)

భారత లక్ష్మి బ్యాంకు లి॥
హెడ్డాఫీసు:-మచిలీపట్నం.
బ్రాంచీలు:-కాకినాడ, గవర్నరుపేట (బెజవాడ), నడివాడ, గూడూరు, నరసాపురం, నూజివీడు, బెజవాడ, బొబ్బిలి, రాజోలు, రామారావుపేట (కాకినాడ).
మద్రాసు నెం. 15-ఎ, ఆర్మీనియన్ వీధి,
చైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్:-రాజా ఆఫ్ బొబ్బిలి, K. C. I. E.,
సీజన్ డిపాజిట్లు
30-9-47 తేదీకి మించని గడువుతో అంగీకరించబడును.
వివరములు తెలుసుకొన ప్రార్థితులు.

ప్రకటన
శ్రీ ఆంధ్రగానకళా పరిషత్తువారు
రాజమహేంద్రవరములో
"శ్రీ త్యాగరాజ శత వార్షికోత్సవములు"
11-1-47 లగాయతు 15-1-47 వరకు జరిగించుచున్నారు.
శ్రీ త్యాగరాజ నిధికిన్ని, ఉత్సవములకున్నూ, విరాళములు నిప్పించవలెననిన్ని, ఎల్లరు విచ్చేసి జయప్రదముగా జరిగించవలెననిన్ని కోరడమయినది.
కాంద్రేగుల జగన్నాథరావు గోపాలరావు, అడ్వకేటు,
కార్యదర్శి తీర్థాధిపతి.

టెండర్లు

సౌత్ యిండియన్ రైల్వే

ఇంజను బూకిన, కాలిపోయిన, కాలిపోయిన, అంతకుపైన, పైబడిన కాలిపోయిన తప్ప మిగిలినవి 1-1-47 మొదలు 31-12-47 వరకు 12 నెలలపాటు కొనుటకు.

టెండరు నోటీసు

సౌత్ యిండియన్ రైల్వే సిస్టం

మోటారు కార్లు, బ్రాడ్ గేజ్ వ్యాగన్ల మీదుగాలేటను, ఇంజను బూకిన, కాలిపోయిన, ½ అం. అంతకుపైన పైబడిన తప్ప మిగిలినవి 1-1-47 నుండి 31-12-47 వరకు 12 నెలలపాటు కొనుటకు టెండర్లు, సౌత్ యిండియన్ రైల్వే చీఫ్ మెకానికల్ యింజనీరుగారిచే 23-1-47 నాడు సాయంత్రం 12 గం॥లవరకు టెండర్లు తీసికొనబడును.

కంట్రాక్టు పరతులు మొదలగు వాటితో టెండరు ఫారములు 5-1-47 తరువాత తిరుచునాపల్లి జంక్షన్, సౌత్ యిండియన్ రైల్వే, చీఫ్ మెకానికల్ యింజనీరు (వర్క్స్) వద్ద సెట్టు 1-కి రు 3/-ల వంతున నెల్లించి తీసికొనవచ్చును. ఈ పొమ్ము యే పరిస్థితులలోను వాపసు చేయబడదు.

గుంటూరు టుబాకో మార్కెట్ కమిటీ, గుంటూరు

ఇందుమూలమున తెలియజేయు

నదేమనగా, 1947 క్యాలెండర్ సంవత్సరమునకు, యీ ఆఫీసుకు స్టేషనరీ సప్లయి చేయుటకును, కమిటీ కార్యాలయ మామూలు అచ్చుపనులు చేయుటకును విడివిడిగా సీలు చేసిన టెండర్లు 6-1-47 సా॥ 5 గం॥ వరకు ఈ ఆఫీసులో తీసికొనబడును.

• స్టేషనరీ, ప్రింటింగు టెండర్లు ఒక్కొక దానికి డిపాజిటు రు. 50/-ల వంతున యే గవర్నమెంటు ట్రెజరీలోనైనను "డిపాజిట్ ఆఫ్ లోకల్ ఫండ్సు—ఇతర ఫండ్సు—ఇతర మిస్ లేనియస్ ఫండ్సు—మార్కెట్ కమిటీ ఫండ్సు" పేరున జమకట్టి, సదరు చలానాను టెండరుతో జతపరిచి పంపవలెను.

కంట్రాక్టు పరతులు, కావలసిన పరికరములు, పని షెడ్యూలులకు సంబంధించిన వివరములు, యీ ఆఫీసులో పనిరోజులలో ఉ॥11 గం॥లు సా॥ 5 గం॥ల మధ్య యెవ్వరైనను తెలిసికొనవచ్చును.

గుంటూరు, 16-12-46. } కొల్లా వెంకయ్య, సెక్రటరీ.

నోటీసు

కొప్పూరు తాలూకా పెద్దాపురం

కాపురస్తులు, ఆలపాటి సుబ్బయ్యగారి కు॥ సుబ్బయ్యగారు మరి ద్రమించి అక్రమంగా రుణములు చేయుచూ సమస్తి కుటుంబాన్ను నష్టపరచుచున్నారు. అనుచు బంధువులు కరణాలు (మైనర్) ఉన్నారు. ఆయన చేసిన రుణములుగాని, అన్యాక్రాంతములుగాని, వైనము కుమారుల వాటాలను బాధించేవనని తెలుపుకొనవలెను.

దరిశి వేంకటసుబ్రహ్మణ్యం, 18-12-46. ప్లీడరు, కొప్పూరు.

కావలెను

ఏలూరు మ్యునిసిపాలిటీలో లక్ష్మీ

వారంపుడేల హయ్యరు ఎలిమెంటరీ ముస్లిము బాలుర పాఠశాలలో "టర్జీపసి" నేర్పుటకు ది 16-11-36 గల గవర్నమెంటు ఆర్డరు నెం. 2462 రు నందుదహరింపబడిన అర్హతలు గల ప్రీ-కొలేజియట్ ఉపాధ్యాయులవద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు రు 20/-జీతము, రు 16/- కరువుభత్యము యివ్వబడును.

దరఖాస్తులు ఈ క్రింద వారికి 28-12-46 లోగా అందవలెను.

వి. సూర్యనారాయణ, కమీషనర్, మ్యునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 17-12-46.

వేలము అమ్మకము

డా॥ ఆర్. సి. (డి) ఇన్స్పెక్షన్సు

క్రింద దినుచు సామానులు క్రోసిట, రాయల్ నావల్ స్టోర్సు ద్వారా యీ నెల 27 వ తేదీ వు॥ 10 గం. లకు వారి విక్రయింపబడును. మెకానికల్ అయిటములు: అనగా, ఎల్డర్ సెటర్ కిస్టు సెంట్రాలు, ఎయిర్ కంప్రెసర్లు, ఫ్రీ-కొలేజనల్ ఉపాధ్యాయులవద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు రు 20/-జీతము, రు 16/- కరువుభత్యము యివ్వబడును.

దరఖాస్తులు ఈ క్రింద వారికి 28-12-46 లోగా అందవలెను.

వి. సూర్యనారాయణ, కమీషనర్, మ్యునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 17-12-46.

వేలము అమ్మకము

డా॥ ఆర్. సి. (డి) ఇన్స్పెక్షన్సు

క్రింద దినుచు సామానులు క్రోసిట, రాయల్ నావల్ స్టోర్సు ద్వారా యీ నెల 27 వ తేదీ వు॥ 10 గం. లకు వారి విక్రయింపబడును. మెకానికల్ అయిటములు: అనగా, ఎల్డర్ సెటర్ కిస్టు సెంట్రాలు, ఎయిర్ కంప్రెసర్లు, ఫ్రీ-కొలేజనల్ ఉపాధ్యాయులవద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు రు 20/-జీతము, రు 16/- కరువుభత్యము యివ్వబడును.

దరఖాస్తులు ఈ క్రింద వారికి 28-12-46 లోగా అందవలెను.

వి. సూర్యనారాయణ, కమీషనర్, మ్యునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 17-12-46.

గుంటూరుదొమ్మి కేసు

హైకోర్టుతిరిగివిచారించాలని ప్రివీ కౌన్సిల్ నిర్ణయం

లండన్, డిసెంబరు 19: గుంటూరు దొమ్మి, హత్యకేసు అప్పీలు నేడు ప్రివీ కౌన్సిల్, జుడిషియల్ కమిషన్ సమక్షంలో విచారణకు వచ్చింది.

ఈ కేసులో నేరాంగీకారపు పత్రాలు పనికిరానివనీ, ఈ నేరాంగీకారం లేని పక్షంలో నేరాన్ని నిరూపించడానికి చాలినంత సాక్ష్యం లేనట్లు పంచలేకుండా నున్నదనీ చెప్పి, ఈ కేసును ఇంకా విచారించవలసిందని మదరాసు హైకోర్టుకు తీర్పునిచ్చారు.

కేసులో అరుగురు ముద్దాయిలు పులుకూరి కోటయ్య, దొండపాటి వెంకటనరసయ్య, కొడవటి మల్లయ్య, ఆయినాల సీతయ్య, వడపటి మూర్తి, కొంగపాటి రామమ్మలకు ఉరిశిక్ష, ముగ్గురు ముద్దాయిలు, ఆయినాల హనుమయ్య, బైడాసి సిద్ధయ్య, మర్రిపాటి రాజమ్మలకు ద్వీపాంతరవాస శిక్షనూ సెషన్సు జడ్జి విధించారు. ముద్దాయిలు అప్పీలును మద్రాసు హైకోర్టు తోసివేసింది. తిరిగి వారు ప్రివీ కౌన్సిలుకు అప్పీలు చెయ్యగా నేడు పై తీర్పునిచ్చింది.

అప్పీలును విచారించినవారు లార్డు రైట్ (అధ్యక్షుడు), లార్డు సైమండ్స్, లార్డు ఊల్వర్ట్, సర్ జాన్ బోమా.

అప్పీలుచేసినవారి పక్షాన డి. యన్. ప్రిట్, ఆర్. కె. హేడూ, ప్రభుత్వపక్షాన జాన్ మిగాన్ వాదించారు.

కారుమంచి మాలపల్లెలో 34 మంది అరెస్టు

బొగోలు, డిసెంబరు 18: ఈ వూరి సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ టి. త్రిశూలపాణిగారు పోలీసు సిబ్బందితో, ఈ తాలూకా కారుమంచి గ్రామమునకు వెళ్లి, మాలపల్లెపై దాడిచేసి 34 మందిని అరెస్టుచేశారు. వీరిలో చాల మంది కమ్యూనిస్టులని తెలియుచున్నది. వీరికి కారుమంచిలో కమ్యూనిస్టు నాయకుల మద్దతుగలదని కూడ తెలియుచున్నది.

యీ మాలపల్లెవారు కారుమంచి ప్రజలను, నానాబాధలు పెట్టుట, అనాదిగా ఆచారంగా వున్నదట. పంటలు కోయుటం, దొంగతనం, స్త్రీలను అవమానపరచటం. దోపిడి వీరికి వృత్తిగా వున్నదట. వీరిబాధలు పడలేక, గ్రామస్థులు చాలామంది యితర గ్రామాలకు వెళ్లవలసి వచ్చింది. కారుమంచిలో వున్న పాఠశాల ఉపాధ్యాయినులనూ అవమానపరిచిన మీదట, వారు అర్జీ దాఖలు చేసుకొన్నారు. అది పోలీసువారికి చర్యకై పంపబడింది. దాని మీద పై చర్యలు జరిగినవి. తగుస్థితిలో వెళ్ళకపోయిన పక్షంలో ప్రమాదం ఏర్పడెడిదని, అచటి పరిస్థితులవలన అభిప్రాయ పేర్పడినదని అధికారులు తెలిపారు. అరెస్టుఅయిన వారందరు కిరాయిడులో వున్నారు. కారుమంచి గ్రామ కాపురస్థులు, వారు అనాదిగా అనుభవించుచున్న ఘోరకృత్యములను షుమారు 50 స్టేటుమెంట్లద్వారా యిచ్చి వున్నారు. దర్యాప్తు జరుగుచున్నది.

(స్వ. వి.)

షేక్ మస్తాన్ విడుదల

చెన్నపట్నం, డిసెంబరు 21: నెల్లగొండ జిల్లా వాస్తవ స్థితిగతులను తెలుసుకొనే నిమిత్తం బందరునుండి వెళ్లిన ముగ్గురు యువకులలో షేక్ మస్తాన్ అనే అతడు ముస్లిం లీగుకు చెందినవాడైనందున, ఆ చిలకపట్లలో ఆ ముగ్గురిపైనా అత్యాచారం జరిగిందని తెలియడంతోడనే తెనాలి గుంటూరు పట్టణాలలోని ముస్లిం లీగు ప్రముఖులు సూర్యాపేట, నల్లగొండ జిల్లా సంగతి సంవర్తాలు విచారించగా ఆ ముగ్గురూ నల్లగొండ జైలులో ఉన్నట్లు పోలీసు అధికారులద్వారా తెలిసిందట. ఆపైన లీగు ప్రముఖులు మస్తాన్ లీగు సభ్యుడని పోలీసువారికి నచ్చచెప్పిన మీదట అతనిని వారు విడుదలచేశారట. అతడు బందరు వెళ్లిపోయాడట. మస్తాన్ చెప్పినదానినిబట్టి చిలకపట్లలో వీరు ఒక దైవసంబంధమైన నిద్రపోతూవుండగా వచ్చి ముగ్గురినీ లాక్కుపోయారనీ, గూండాలు కొందరు కొట్టారనీ నీరికుణరావు, రామారావుగారలకే బలమైనగాయాలు తగిలాయనీ, వీరినిపట్టుకుపోయినట్టు తెలిసిన జనం గుంపుగా రాగా పోలీసులు గాలిలో కాల్పులు జరిపి, పారిపోయారనీ, అంతేగాని అందువల్ల ఎవరూ గాయపడలేదని తెలిసిందట. లీగు ప్రముఖులు పద్దంతోపాటు మిగతా ఇద్దరినీ కూడా విడుదలచేయమని కోరారట గాని పోలీసువారు అంగీకరించలేదట. ఈ సమాచారం మా పాత్రికేయ విలేఖరిద్వారానూ, బెజవాడపట్టణ నిజామాంధ్ర సహాయక సంఘ కార్యదర్శి ద్వారానూ తెలిసాయి.

ద్వారకనాథ కచ్చూ పర్యటన

హైదరాబాద్ (పక్కన్), డిసెంబరు 20: అఖిలభారత సంస్థాన ప్రజామండలి ప్రధాన కార్యదర్శి దార్వకనాథ కచ్రూగారు సూర్యాపేట, జనగాం తాలూకా గ్రామాలలో పర్యటనచేసి, సితిగడులు తెలుసుకొనేందుకు వెళ్లారు. ఈ పర్యటన కు బయలుదేరడానికి ముందు వీరు నిజాం కార్యవర్గార్థకులు సర్ మీర్జా ఇస్మాయిల్‌నూ, ప్రధాన కార్యదర్శి ఎస్. ఎస్ రాజ్వీనీ కలుసుకొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు రాయబారవర్గం

నల్లగొండజిల్లా విజయపరిస్థితులు తెలుసుకొనడానికి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారిచే నియమింపబడిన సుహృదయ సంఘంవారుకూడా సర్ మీర్జా ఇస్మాయిల్‌ను కలుసుకొని హుజూర్‌నగర్ నల్లగొండజిల్లా పర్యటనానికి బయలుదేరి వెళ్లారు.

మదరాసు గవర్నరు పునరాగమనం

కర్నూలు కడపజిల్లా పర్యటనము ముగిసినది

మదరాసు, డిశంబరు 22: కర్నూలు కడపజిల్లా పరిస్థితులు తెలుసుకోటానికి అక్కడ ఒక వారంరోజులు పర్యటనము చేసిన మదరాసు గవర్నరు సర్ అర్చిబాల్డుసైగారు హైదరాబాదు సెక్రటరీ ఏ. జే. ప్లాట్ అరల్ షానాక్ ఏ. డి. సిలతో యీవారి ఉదయం స్పెషలులో బొంబాయి మీదుగా మదరాసుకు వచ్చారు. సుమారు 15 రోజులక్రితం అమితవర్షాలవల్ల కేణిగుంటకు ఆవల రైలుమార్గంలో నంతేనలు పడిపోయిన కారణమున బండ్ల రాకపోకలు జరుగకయుండెను. లైను మరమ్మతుఅయిన తరువాత, నిన్నరాత్రి ప్రప్రథమముగా గవర్నరు స్పెషలు యీ మార్గమున నడిపెను.

మదరాసు గవర్నరుగారు కడపలో కార్యక్రమం ముగించుకొని వరదలబల్ల నష్టపడ్డప్రాంతాలను చూచటానికి మొన్న రాత్రి రాజంపేటకు వచ్చారు. రాజంపేటకు 5 మైళ్లలోనుండే సుద్దూరుకును చిడ్వేలి మార్గంలో కొంత దూరమునకును వెళ్లి ప్రజలకు వరదలవల్ల కలిగిన నష్టమును కనులార చూచారు. అమిత వర్షాలవల్ల అతాలూకాలో పంటలు సగానికి నష్టమై యుండవచ్చునని వాటితోబాటు వారంతితోటలును యితర ఆస్తులకు ఎర్పడిన నష్టము దాదాపు 40 లక్షల రూపాయల వరకు ఉండవచ్చునని ప్రజలు గవర్నరుకు విన్నవించారు.

స్పెషలుట్రెయిను నిన్నరాత్రి 1-30 గంటలకు రాజంపేటనుండి బయలుదేరి యీ ఉదయం రాయపురం స్టేషనుచేరింది.

గవర్నరు సతి లేడీ సైగారు స్టేషనుకు వచ్చిన తరువాత ఉభయులూ కలిగిండి ప్రభుత్వభవనానికి మోటారులో వెళ్లారు.

రైల్వేరేట్లు పెరగాలి

దక్షిణఇండియా రైల్వే జనరలు మేనేజరు రైవాల్డుగారు శనివారం నాడు పత్రికా ప్రతినిధుల సభలో మాట్లాడుతూ యుద్ధ సమయాన ఖర్చులు పెరిగినందున రైల్వే ఛార్జీలు కూడా పెంచవలసి యుండునని రైల్వేపెట్టెలు ఎక్కువ చేసి, బాగు చేయుటకు ఎక్కువ చదుపాయాలు చేయుటకు యింకను 5 సం॥ పట్టుననియు, తగిన మరమ్మత్తు పరికరాలు రోజుకుట లేదనియు చెప్పిరి పాతపెట్టెలు మరమ్మతు చేయుటకు 150 మంది ఎక్కువ సిబ్బందిని మరమ్మతు పాపులో నియమిస్తిమనిరి.

అజ్ఞాతము, మాయకలకు రైల్వే కార్మికులయందు కమ్యూనిస్టు ప్రచారము లరికట్టుటకు వేర్వేరు ఆఫీసరులను నియమించుచున్నారు.

హోమియోపతి సభ

డా॥ టంగటూరి జానకిరాంగారి అధ్యక్షతను మదరాసు వై. ఎం. సి ఏలో శనివారంనాడు హోమియోపతిసభ ప్రారంభమయినది. విద్యాశాఖామంత్రి టి. అనినాథ లింగంగారు ప్రారంభోపన్యాస మొసంగుచు, ఆంగ్లవైద్యము ఆయుర్వేదం మొదలు కూడా చాల ఖర్చు గలవి కనుక, చవుకైన హోమియోపతి వైద్యం పెంచవారి కుటుంబమంది యున్నచో ప్రజలకు చాల ఉపయుక్తంగా నుండునని తెలిపిరి.

డా॥ జానకిరాంగారు తాము మొదట ఆంగ్లవైద్యమును సేర్చి అనుపరిస్తూ, తరువాత అనుభవంపై హోమియోపతి ఆచరిస్తున్నాననియు, అది చిట్కా వైద్యం కాక శాస్త్రయుక్తమయిన దేననియు రుజువు చేసిరి. డా॥ జనుసూర్య, ఎస్. రామన, ఆర్. ఆర్. జోషి, ఎం. డి. పురుషోత్తం, కె. ఆర్ నాయుడుగార్లు సభలో ఉపన్యసించిరి. సభ ఆదివారంకూడ జరగును.

ఖద్దరు స్వదేశీ ప్రదర్శనం

తమిళనాడు కాంగ్రెసు సంఘ వారి ఆ. భా. ఖద్దరు స్వదేశీ ప్రదర్శనం 23 వ తేదీ సోమవారం టి. వి. కళ్యాణసుందర ముదల్యారుగారు పాడుకాలం 5-30 గ. తెరచెదరు.

ప్రధాన కార్యదర్శి దార్వకనాథ కచ్రూగారు సూర్యాపేట, జనగాం తాలూకా గ్రామాలలో పర్యటనచేసి, సితిగడులు తెలుసుకొనేందుకు వెళ్లారు. ఈ పర్యటన కు బయలుదేరడానికి ముందు వీరు నిజాం కార్యవర్గార్థకులు సర్ మీర్జా ఇస్మాయిల్‌నూ, ప్రధాన కార్యదర్శి ఎస్. ఎస్ రాజ్వీనీ కలుసుకొన్నారు.

జపానులో భూకంపం

1,000 మంది మరణం

న్యూయార్క్, డిసెంబరు 21 జపానులో భూకంపం సంభవించినదని టోకియో నుంచి వార్తలు వచ్చినట్లుగా న్యూయార్క్ రేడియో నేడు ప్రకటించింది 1923 సం॥ మొదలు యింతవరకు యింత పెద్ద భూకంపం ఎప్పుడూ రాలేదు.

కనీసం 1,000 మంది మరణించిరి.

పసిఫిక్ సముద్రము పొంగినది 7అడుగుల ఎత్తున కెరటములువచ్చి కోస్తా ఊళ్లపైబడినవి. 1,000 యిండ్లు నీటమునిగినవి 100 మైళ్ల పొడుగు 60 మైళ్ల వెడల్పు గల ప్రాంతము ఒసాకా పట్టణము చుట్టుప్రక్కల ప్రాంతము భూకంపముచే కంపించెను. షికోకు అనే దీని చాలా పెద్దది. ఈ దీవిపడమటి భాగం అప్పెవవల్ల చాలానష్టమైనది.

క్రిస్మస్‌నాటికి వేవెల్ ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబరు 21: వైస్రాయి లార్డ్ వేవెల్ క్రిస్మస్ పండుగ నాటికి భారతదేశానికి తిరిగి వస్తున్నట్లు తెలుస్తున్నది

లియాకత్ ఆలీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21: కేంద్రప్రభుత్వ ఆర్థికసభ్యుడు లియాకత్ ఆలీఖాన్ గారు ఈ మధ్యాహ్నం ఢిల్లీలోచేరారు. వీరు లండన్‌లో మూడువారాలు వున్నారు లండన్ సంభాషణలు ఏమైనట్లని ప్రశ్నించగా "మేము ఏ విమానంలో వెళ్లామో, అదే విమానంలో తిరిగివచ్చాము" అని బదులుచెప్పారు.

జిన్నా నమ్మకం

(1 వ పేజీ తరువాయి)

గాంధీ చెప్పినవాటికి అంత విలువ యిచ్చి ప్రధానంగా గణించడం దుస్తరం.

వర్గరాజ్యాంగ వ్యవస్థా నిర్మాణం విషయంలో బి. సి, వర్గాలల్లోని అల్పసంఖ్యాక వర్గాలకు ముస్లిమ్‌ల లాగా సమానహక్కులుంటాయా?

జిన్నా: వీటిపై వ్యాఖ్యానించడం యిప్పుడు సాధ్యం కాదు. మే 16 ప్రకటన డిసెంబరు 6 వ్యాఖ్యానాలు చూడండి.

ప్రశ్న: ఈవిషయంలో సమాధానం కుదరకపోతే మీరు యే పరిష్కారమార్గాన్ని సూచిస్తారు?

జిన్నా: భారత సమస్యా పరిష్కారానికి నేను సూచించే మార్గమొక్కటే అది పాకిస్థాన్, హిందూస్థాన్. పాకిస్థాన్‌లకు సర్వస్వతంత్ర, సుస్థిర ప్రభుత్వాలేర్పరచడానికి యిదే సాధనం. అప్పుడే హిందువులు, ముస్లిమ్‌లు అన్నదమ్ములలె జీవించడానికి అవకాశముంది. అప్పుడే బ్రిటిష్ వారిని శీఘ్రంగా వెళ్లిపొమ్మనడానికి వీలౌతుంది. ఒక్క బ్రిటిషువారినే గాదు ఏ దేశ దురాక్రమణ దారునినైనా భారతదేశంలో అడుగుపెట్టకీకుండా చేయవచ్చు.

పరిషత్తు రహస్య సమావేశం

(1 వ పేజీ తరువాయి)

వాడుకున్నదని పరిషత్తు సభ్యులలో చాలామంది అభిప్రాయపడుతున్నప్పటికీ ఈ పరిస్థితులలో ఆ సమస్యను తీసుకురాకుండా వుండడమే అవసరమనికూడా వీరు సూచించారు. భారత ప్రజాకోటి అంతటి తరఫున (సంస్థాన ప్రజల తరఫునకూడా) ఏది క్షేమకరమైన పద్ధతి అనిపిస్తే, ఆపద్ధతిలో ప్రవర్తించడానికి ఈకమిటీని పదిలపరుచుట, ఈకమిటీచేసే సిఫార్సులను పరిశీలించడానికి పరిషత్తుకు ఓపినంత అవకాశం వుంటుందని అన్నారు.

మునుస్వామిపిళ్లై

దేశములోని మిగతాప్రాంతాలలోకంటే సంస్థానాలలో నిమ్నజాతి ప్రజల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నదని వి. ఐ. మునిస్వామిపిళ్లైగారన్నారు. అస్పృశ్యులు హక్కులను కాపాడే నిమిత్తం సంస్థానాల తరఫున కొంతమంది నిమ్నజాతిప్రతినిధులైన రాజ్యాంగపరిషత్తుకు ఎన్నుకుంటేటు ఈ కమిటీ పని చేస్తుందని ఆశిస్తున్నానన్నారు.

చమన్‌లాల్ సవరణ

ఈ కమిటీవారు తమ రాయబారాల పర్యవసానాన్ని రాజ్యాంగపరిషత్తుకు నివేదించవలసి వుంటుందనే సవరణను దివాన్ చమన్‌లాల్‌గారు ప్రతిపాదించారు. రాజ్యాంగపరిషత్తు నిర్ణయించిన సంప్రతింపులసంఘ నిర్ణయాలకు పరిషత్తు సమగ్రంగా పరిశీలించడానికి ప్రతిపాదించడం అవసరమని తమసవరణను బలపరచుకున్నారు.

ఈకమిటీ చేసే ప్రతిపాదనలన్ని పరిషత్తు నిర్ణయించడమువు అంటినీ, పరిషత్తు ఆమోదించిన నిర్ణయాలను సమేటినీ యీకమిటీ నిర్ణయిస్తుందని భయపడకలసిన అగత్యం లేదనీ, ఈకమిటీగాను సభికులకు హామియిచ్చారు దివాన్ చమన్‌లాల్‌గారి సవరణం తాను ఆమోదిస్తున్నాననీ, కొబట్టి మి తా. సూచనలు సవరణలను ఈ పరిషత్తుకు పరిశీలించుకోవచ్చునని కోరారు.

అంతట మిగతా సవరణలకు ఉపసంహరించుకోవడమూ, మున్షీగారి తీర్మానాన్ని మునుస్వామిపిళ్లైగారి సవరణతో సహా ఆమోదించడమూ జరిగింది.

నిబంధనల కమిటీ నివేదికపై పరిషత్తు రహస్యసమావేశం ప్రారంభం కాకపూర్వమే డా॥ రాజేంద్రప్రసాద్ గారు, నెహ్రూ లక్ష్యనిర్ణయ తీర్మానంపై మిగతా చర్చ వచ్చే జనవరి నెలలో గాని జరగదనీ, యీలోపుగా పరిషత్తు నిబంధనల కమిటీ (ప్రొసీజర్ కమిటీ) నివేదికను పరిశీలించి ఆమోదించడమో, కొన్ని కమిటీలను నియమించడమో జరుగుతుందనీ సభ్యులకు తెలియజేశారు.

ప్రొసీజర్ కమిటీ నివేదికపై పరిషత్తు రహస్యసమావేశంలో పరిశీలన జరుపుతుందనీ మున్షీగారు ప్రతిపాదించారు. లాంఛనప్రాయంగా చర్చజరగడానికి ఆమోదించడానికి పరిషత్తు రహస్యసమావేశంలో ఒకమిటీగా మారేస్తుందనీ కూడా తెలియజేశారు. పరిషత్తు సభ ప్రస్తుతానికి వాయిదాపడకపూర్వమే నిబంధనలను, నియమాలను సభ్యులు ఆమోదించవలెనన్నది అత్యంత ప్రధానమైన విషయం కావడంచేత, ప్రొసీజరుకమిటీ చాలాశ్రమపడి పనిచేసి వీటిని తయారుచేయవలసి వచ్చిందని కూడా మున్షీగారన్నారు. ఈ నిబంధనలను ఆమోదిస్తే నేగాని పరిషత్ సమావేశం కొనసాగనట్లు చెప్పడానికి వీలుండదట.

"ప్రొసీజర్ కమిటీ సభ్యులు అత్యంత శ్రద్ధాభక్తులతో ఈ నిబంధనలను తయారుచేశారు న్యాయశాస్త్రప్రముఖులైన సర్ బి ఎన్. రావు ప్రభృతుల సహాయంకూడ ఇందులో ఈ కమిటీవారికి లభ్యమైంది. ఐనప్పటికీ, ఈ నిబంధనలలో కొన్నిలో పొలంపడవచ్చు, పొరపాట్లు, కొన్నివిషయాలను వదలివేయడం జరిగివుండవచ్చు. కాని ఇవన్నీ నిబంధనలే అయినందువల్ల, వీటిని తగినవిధంగా మార్చుకోడానికిగాని, సవరించుకోడానికిగాని పరిషత్తుకు అవకాశం వున్నది," అని కూడా మున్షీగారు తెలిపారు.

వాటి స్థూలస్వరూపం

తయారైన చిత్తు నిబంధనల స్థూల స్వరూపాన్ని విశదీకరిస్తూ మున్షీగారు ఇలా తెలియజేశారు:

"రాజ్యాంగ పరిషత్తు శాశ్వత అధ్యక్షులు (రాజేంద్రప్రసాద్) అధికారసూచకరణాన్ని ఈ కమిటీ మార్చివేసింది. ఇకమీద వీరిని ఛైర్మన్ అనకుండా 'ప్రెసిడెంట్' అని పిలవాలని సిఫార్సు చేసింది. (రాజేంద్రప్రసాద్‌గారు మహాసభాధిపతి అన్నమాట) ప్రజాపరిషత్తు అధికారాలకు, హక్కులకు ఈ ప్రెసిడెంటు పరిరక్షకుడు. ప్రజాపరిషత్తు అంతటి తరఫున మాట్లాడడానికి సర్వాధికారాలు కలవాడు ప్రజాపరిషత్తు ప్రధానప్రతినిధి పరిషత్తుకు సంబంధించిన సర్వవిషయాలలోనూ, సమస్త నిర్వహణాధికారాలు గలిగిన వ్యక్తి. వీరి తీర్పుకు ఇక తిరుగులేదు. రాజ్యాంగ పరిషత్తుకు మొత్తము పదుగురు ఉపాధ్యక్షులు వుంటారు.

వీరిలో ఇద్దరిని పరిషత్తు సభ్యులందరూ కలిసి ఎన్నుకుంటారు మిగతా ముగ్గురూ మాడు సెక్షనుకు ఎన్నికై అయే అధ్యక్షులు (సభాపతులు: అంటే ఛైర్మన్లన్న మాట) ఈ ముగ్గురూ ఆ యా సెక్షనులకు అధ్యక్షులైనప్పటికీ, మొత్తము పరిషత్తుకు ఉపాధ్యక్షులవోదాను సైతం కలిగి వుంటారు.

యూనియన్ అసెంబ్లీలోనూ, దాని శాఖలలో (సెక్షనల్ అసెంబ్లీలు) మొత్తం సభ్యులలో పదింట రెండువంతులైనా వుంటేగాని "కోరం" పూర్తికాదని ప్రొసీజర్ కమిటీవారు సూచించారు. కాస్త్రీ రాజ్యాంగాలను పరిష్కరించడంలో అయారాష్ట్రి ప్రతినిధుల సంఖ్యలో పదింట రెండువంతులమంది వుండవలెనే 'కోరము' ను సూచించింది.

రాజ్యాంగపరిషత్తు కార్యకలాపాన్ని హిందీ, ఉర్దూలేక ఇంగ్లీషు భాషలలో సాగిస్తారు. రికార్డులను మాత్రం మూడు భాషలలోనూ తయారు చేస్తారు

ప్రాథమిక హక్కులనుగురించీ, మైనారిటీ హక్కులను గురించీ ఆలోచించవలసిన సలహాసంఘ స్థాపనకై చేసిన నిబంధనలు, ఫెడరల్ కోర్టు తీర్పును తీసుకునే విషయమై చేసిన నిర్ణయాలు అమాత్యపథకం సూచించిన పద్ధతిలోనే వున్నది.

సభా వ్యవహార సంఘం (ఇండస్ట్రియల్ కమిటీ) సెంట్రల్ లో ఆర్డినేటింగ్ కమిటీగా పనిచేస్తుంది. ఇది ప్రధాన పరిషత్తుకు దాని సెక్షనుకు మధ్యనూ, ఒక సెక్షనుకు, మరొక సెక్షనుకు మధ్యనూ మహాసభాపతికీ, ప్రధాన పరిషత్తుకు మధ్యనూ వివిధ విషయాలలోనూ వ్యవహరిస్తుంటుంది ఇంతేకాదు, వీలైనే, వివిధపక్షాల అంగీకారంతో ఏకీభావంతోకూడిన ప్రతిపాదనలనూ, పరిణామాలనూ సాధించడానికికూడా దోహదం చేస్తుంది.

స్టాఫ్, ఫైనాన్సుకమిటీ కొత్తగా స్థాపించవలసిన కూడా ప్రొసీజర్ కమిటీ వారు సిఫార్సుచేశారు. ఇంతేకాదు, 'క్రెడెన్షియల్స్ కమిటీ' 'ఎంక్షన్ ట్రిబ్యూనల్' కూడా వుండవలెనన్నారు. 'ఎలక్షను ట్రిబ్యూనల్'ను మహాసభాపతి (ప్రెసిడెంట్) నియమిస్తాడు. ఎలక్షన్ ట్రిబ్యూనల్ ఇచ్చేతీర్పును ప్రత్యేక శాసనద్వారా అమలు పరచడం అవసరమనికూడా భావించినట్లు మున్షీగారన్నారు. అవసరమైన శాసనాన్ని (ఆర్డినెన్సును) ప్రయోగించే విషయమై, ఆయా అధికారులతో సంప్రతించడం ఉచితమని నిర్ణయించారు.

రాజ్యాంగ పరిషత్తు తయారుచేసే ముసాయిదా రాజ్యాంగాన్ని దేశమంతా, సంస్థానాలు సైతం పరిశీలించే నిమిత్తం యీనిబంధనలలో అవకాశాన్ని కలిగించినట్లుకూడా మున్షీగారు వ్యక్తపరిచారు. దీనికి సంబంధించిన నిబంధనలు ఏమిటంటే: "యూనియన్ రాజ్యాంగాన్ని రాజ్యాంగపరిషత్తు పర్యవసానంగా నిర్ధారణ చేసుకముందు దాన్ని వివిధరాష్ట్రాలు వివిధసంస్థానాలు తమతమ శాసనసభల ద్వారా పరిశీలించడానికి అవకాశం ఇవ్వడమవుతుంది. ఆయా రాష్ట్రశాసనసభలు, సంస్థానాల శాసనసభలు తమతమ అభిప్రాయాలను కొంత వ్యవధిలో వ్యక్తం చేయడానికి కూడా అవకాశం లభ్యమవుతుంది.

(రాష్ట్రశాసనసభలు, సంస్థానాల శాసనసభలు రాజ్యాంగపరిషత్తు తయారుచేసే ముసాయిదా రాజ్యాంగంపైగాని, పరిషత్తు ప్రధానాంశాలను వ్యక్తీకరిస్తూ చేసే తీర్మానాలపైనేగాని తమతమ అభిప్రాయాలు స్పష్టపరచడానికి వీలుంటుంది

ఇక రాష్ట్ర రాజ్యాంగాల విషయం వీటిని వర్గవ్యవస్థానంగా నిర్ధారణ చేయడానికి పూర్వమే సెక్షనల్ సమావేశాలలో జరిగే తొలి నిర్ణయాలపైనే రాష్ట్రాలు తమ అభిప్రాయాలను ప్రకటించడానికి అవకాశం వుంటుంది. రాష్ట్రకూటమి రాజ్యాంగం అవసరమా లేదా అనే విషయంలోనూ, అవసరమైతే రాష్ట్ర వ్యవహారాలు వేటిని ఆయా వర్గ రాజ్యాంగానికి ఇవ్వవలెనే విషయములోనూ జరిగే నిర్ణయాలను గురించి రాష్ట్రాలు తమ అభిప్రాయాలను స్పష్టపరచవచ్చు.

రాజ్యాంగ పరిషత్తు సభ్యుల మొత్తములో కనీసం మూడింట రెండు వంతుల మందైనా ఒక తీర్మానం ద్వారా కోరితేనే గాని పరిషత్తును రద్దుచేయడానికి వీలు లేదన్నది మరొక నిబంధన.

మున్షీ ఉపన్యాసానంతరం పరిషత్తు సాయంత్రం 3 గంటలకు రహస్య సమావేశం జరిపింది.

గాంధిజీ సలహా

(1 వ పేజీ తరువాయి)

హాగ్ స్లీని గూర్చి ప్రస్తావించెను. ఈనాడు బ్రిటిషు ప్రజల మనసుల నాకర్షించియున్న ఒక క్రొత్తదనపు భావమును హాగ్ స్లీ ప్రతిబింబింప జేయుచూడెనని. ఇటీవలి వారు చేసిన అల్పసంఖ్యాకులుగానుండి నప్పటికీ, బ్రిటిషు ఆత్మగౌరవమును తప్పించుకొనవలసిన యెడల అహింసాత్మకమలగు పద్ధతుల నవలంబింపవలెనని మహాత్ముడనెను.

హిట్లరిజమును అహింసతో నాశము చేయుటలేదు సాధ్యమగునని యడుగగా మహాత్ముడిట్లనెను:—

"మనము కనుగొనవలసినదేమనగా, హిట్లరుగాక, హిట్లరు హింసాతత్త్వమును సాధనము చేయుటకు దాని కంటె ఘోరమైన హింసాతత్త్వముపై మన నూతనపద్ధతి యున్నయెడల చిన్న జాతులు జీవించియుండు అవకాశ మేమియులేదు. హిట్లరిజమనలేదా దౌర్జన్యవస్తువేకూడ ఒక జాతిని కబళిపబూనినప్పుడు ఆ జాతి వ్యక్తిగా తాము నాశమైనను లెక్కచేయక, తమ మనసును మాత్రము

కోహినూర్ ఆభరణములు



దేశమందలి పావులన్నిటియందును దొరకును. ఇవి 14 వ క్యారట్ రోల్డుగోల్డు బంగారములో తయారుచేయబడి రంగులో ఎట్టి మార్పును చెందవు. రంగుమార్పు చెందిన వస్తువులకు బ్రొత్తవస్తువులు ముదరా యివ్వబడును. ప్రస్తుతం కేట్లాగులు లేవు.

తయారుచేయువారు:— కోహినూర్ రోల్డుగోల్డు కంపెనీ,

సోలో ఏజెంట్లు :— చిలకలపూడి

1. సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ, మధుర, బరంపురం.
2. ది న్యూ స్టార్ అండ్ కో., 173, నారాయణమొదలి వీధి, మద్రాసు.

జగద్విఖ్యాత పేటెంటు మహౌషధములు.

భ్రమరమారి P. T. No. 116:— సాధ్యాసాధ్య సర్వవిధకుష్ఠ, నానావిధ చర్మవ్యాధులు, విషము వ్రణరోగముల నెల్ల నిర్మూలనమగ నరింపజేయుచే భ్రమరమారియొక్క స్వతఃసిద్ధగుణార్థగుణ మని జగద్విఖ్యాతిగలదు. భ్రమరమారివంటి దేవదుర్లభ సంజీవనీ తుల్య స్వౌషధానికి అమరసుధాసమగు పృథివియం దంతవరకు ఇదియొక్కటి మాత్రమే యని లోకప్రసిద్ధి. జీవన్మరణావస్థలో నిరాశపొందియున్న మహాకుష్ఠరోగు లెందరో దీని సంజీవనీమహిమవలన సంపూర్ణారోగ్యము పొంది ప్రాణప్రీతితో ప్రశంసించి యున్నారు. ఒక సెల కను భ్రమరమారి లేహాను డబ్బి రూ 10. తైలము సీసా రూ 5. ఇవి ప్రతిరోగికి అత్యావశ్యకము. భ్రమరమారి కల్పము పైలను, చూర్ణము, వటికలు, ఇంజక్షనుల గురించి వ్రాసి తెలిసికొనవచ్చును.

శిలాజితురసాయనము P. T. R. No. 529:—ఇదే అసలు నిజమైన దిరోగులకు, నీరోగులకు, భోగులకు సిద్ధామృతము వంటిది. 24 లక్షల డబ్బీలు వినియోగమై దీని ప్రతిభ దేశదేశాంతరములందు కొనియాడబడుచున్నది. జీర్ణక్షీణదుస్సాధ్యవ్యాధులు, అకాలవార్ధక్యవికారములు, అసమృత్యువు తొలగించగలదు. ఇది గొప్ప బలకారక, ఆరోగ్యవర్ధక, ప్రాణపుష్టిదాయకమహౌషధ మని లోకప్రసిద్ధి పొందినది. మనోబలమిచ్చుటయందు అమృతము వంటిది. 20 తులా డబ్బి రూ 4. డజన్ రూ 40.

బిందుతైలము P. T. No. 444: అతిసుకుమార విరేచనకారి. లక్షలకొలది సీసాలు వినియోగమై గొప్పపేరు ప్రసిద్ధి గడించినది. ½ ఔన్సు సీసా 8 అణాలు. డజన్ సీసాలు రూ 5. ఇమ్మహౌషధములన్నీ అసలు నిజమైనవి. మా వద్దనే దొరకును,

రాజవైద్య బి. యస్. రావు అండ్ సన్సు,
గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసి, బరంపురం. గంజాం జిల్లా



చోకలేట్ సువాసనకు పిల్లలకు "కాస్టఫిన్" యిష్టమవుతుంది! వికారరుచులు గల ఇతర విరేచనౌషధముల వాడు అసహ్యించుకొందురు,

మంచి ఆరోగ్యమునకు పూర్ణసహకారి. మలబద్ధకమును నివారించును. నిత్యవిరేచనము నలవాటుచేయును. ఒక సీసా సిద్ధముగ నుంచుకొనుడు.

CASTOPHENE
CHOCOLATE LAXATIVE

Banish RINGWORM
తామర, గజ్జి, తిట నిర్మూలనకు
SAPAT LOTION
చర్మవ్యాధి నివారణకు దివ్యౌషధము.
బట్టలు పాడుకావు. వెల వి. పి. పి. ద్వారా రు. 2-1-0.



మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ ఏజెంటు:
మెసర్సు నిరంజన్ బదు. 12, అండర్‌సన్‌స్ట్రీట్, మద్రాసు.

డాక్టర్ ప్రెంటిస్ వృక్షమూలికౌషధములు
(రాజమండ్రి (MEDICINES)
సుమారు 250 రకములు డాక్టర్ ప్రెంటిస్ మందులు
N.B:- మాకు ఆంధ్రదేశమందును మరియు 100 రిజిస్టర్డు కమీషన్ ఏజంట్లు కలరు.

కడప జిల్లాలో గవర్నరుగారి పర్యటనం

ప్రజలఇబ్బందుల విచారణ

కడప, డిసెంబరు 20: గవర్నరు సర్ ఆర్చిబాల్డుసైదాను సపరివారంగా నిన్న పుదయం ద్రోణాచలంనుంచి స్పెషలురైలులో ముద్దనూరువచ్చారు. అక్కణ్ణించి కడపజిల్లా కలెక్టరు టి. యస్. రామచంద్రన్, పోలీసు సూపరింటెండెంటు యూసఫ్ అలీ సమ్మద్‌గార్లు కారులో పల్లెపట్టులు వీక్షించేందుకూ, ప్రజల జీవితపరిస్థితులూ, పంటలు ఎట్లావున్నది తెలుసుకోవడకూ పులివెందుల దిశగా బయలుదేరారు. గవర్నరుగారు దారిలో ఒకజోన్నచేను దగ్గర ఆగి, ఇటీవలి వర్షాలవల్లగానీ, ఇతర కారణాలవల్లగానీ నిజంగా కలిగిన నష్టం ఎంతని ప్రశ్నించారు. డిసెంబరు వానలవల్ల పరిపంట నూటికి 10 మొదలు 20 పాళ్లవరకూ నష్టమయిందని కలెక్టరుగారు చెప్పారు. ముద్దనూరుకు రెండు మైళ్లల్లో వున్న సెల్లబర్తు గ్రామంలో గవర్నరుగారు, ఒక రైతు ఎద్దును తోలుకువస్తూండగా తగినంత మేత వున్నదా అని అడిగారు. ఉన్నదని రైతు లు చెప్పారు.

ప్రజల కష్టసుఖాల విచారణ

పంటబాగా పండిందని ఎన్నడైనా ఏరైతైనా చెప్పగా మీరు విన్నారా అని గవర్నరుగారు కలెక్టరుగారిని అడిగారు. అబద్ధం చెప్పకొల్లనివాను సంతృప్తి చెల్లడిస్తూంటారని కలెక్టరుగారు అన్నారు. బుట్టలు అల్లుకొనే ఒక ఎరికలవానినిచూసి గవర్నరుగారు 'సుఖంగా గడుస్తున్నదా' అని ప్రశ్నించారు. వూళ్ళోబుట్టలు అల్లేవి తానొక్కడేననీ, రోజుకు రొండుబుట్టలు అర్ధరూపాయిగడుచుదనీ, రైతులకు తానే స్వయంగా అమ్ముకొడనీ ఆ ఎరికల అతను చెప్పాడు. అక్కణ్ణించి గవర్నరుగారు మల్లాలగ్రామం వెళ్లారు. ఆగ్రామంలో ఒకరైతును కలుసుకొని పొలం ఎంతవున్నదనీ, ఏమిపండిస్తున్నారనీ అడిగారు. తనకు ఒక ఎకరాల పొలం వున్నదనీ, రు. 12-8-0 శిస్తుకడతాడనీ, 10 ఎకరాలలో జొన్నా 10 ఎకరాలలో కొర్రలూ వేశాడనీ, ఆకాలవర్షాలవల్ల కొర్రలు నూటికి 20 పాళ్లు తక్కువపండుతాయనీ, డిసెంబరు వానలవల్ల జొన్నలు నూటికి 25పాళ్లు తక్కువ పండుతాయనీ ఆరైతు అన్నాడు. తర్వాత గవర్నరుగారు శ్రీరామం మొత్తానికి 8 మంచినీటి బావులున్నాయనీ, వేపంగిలో ఒక్కదాంట్లోకూడా తాగడానికి తగ్గకుండునీళ్లు దొరకవనీ, ప్రజలు చాలా బాధపడుతున్నారనీ, జనాభా 900 లలో 150 మంది మలేరియాలనీ తెలుసుకొన్నారు. ఆనంతరం ఒకరైతు ఇంటికి వెళ్లి వంటఇల్లూ, పడకగదిలో, గొడ్లదొడ్డీ, ఆవరణలో కడపజిల్లాలో కట్టిన గాదెలూ పరిశీలనగా చూశారు.

మొత్తంమీద గవర్నరుగారు సపరివారంగా ముద్దనూరుకు 19 మైళ్ళ దూరానవున్న తుమ్మలపల్లి అగ్రహారంకూ వెళ్లారు. అక్కడ ఆగి అధికారులకోసం, పత్రికావిలేఖరులతోనూ కులాసాగా గోష్ఠిచేస్తూ ఈపాహారాలూ, భోజనాలలో గడిపారు.

ఆంధ్రపత్రిక విలేఖరితో సంభాషణ

ఈసందర్భంలో గవర్నరుగారు 'ఆంధ్రపత్రిక' కడప విలేఖరిని జిల్లా స్థితిగతులను గురించి కెప్పవలసిందని అడిగారు. కడపజిల్లా ఆర్థికంగానూ, ఇతరత్రానూ అన్నిందాలా చాలా వెనుకపడి వున్నదనీ, 'వానరాకడా ప్రాణంపోకడా' ఎవరికీ తెలియదనీ, ఈజిల్లా రైతులు అటువంటి వానపైనే ఆధారపడవలసి వున్నదనీ, రాకపోకల సౌకర్యాలు అసలే లేవనీ, జిల్లాను రెండుభాగాలుగా చీలదీసిన పెన్నేరు నదిపైన వెన్నూరుద్దవంతెనకట్టి ఇతరజిల్లాలతోకూడా రాకపోకల సౌకర్యాలు కలిగించడం చాలా అవసరమనీ మన విలేఖరి చెప్పాడు.

మాలపల్లెలో నేతవారితో సంభాషణ

తర్వాత అక్కణ్ణుంచి తిరిగివస్తూ, తుమ్మలపల్లెలో రైతులతో పంటలను గురించి అడిగితెలుసుకొని, మాలపల్లెకు జిల్లాకు అక్కడ ఒకతరు చీరకట్టుకుంటూ చూస్తూ ½ గంట సేపు గడిపారు. ఇచ్చిన మాటకెంతోమాదుకునా సరిపోతుందన్న దా అనీ, ఎంతకాలం వస్తున్నదనీ, ఆదాయం ఎంతనీ చాలా ప్రశ్నలు వేశారు. మాలు ఇంగ్లీషు పాడికి ఒకవారం రోజులు పనికల్పిస్తుందనీ, మిగతా 3 వారాలూ పని ఉండదనీ రోజుకు తలకు ఒక రూపాయి దొరకుతుందనీ, కూలీనాలీచేసుకొని పైన పంపాయించుకొంటామనీ ఆ తరుణ చెప్పగా గవర్నరుగారు సంతృప్తితో హర్షం వెలిబుచ్చారు అక్కణ్ణించి గవర్నరుగారు మాదిగవూడెం వెళ్లారు. ప్రజలు తమకు మంచినీటి బావిలేదని తెలియచేశారు. హరిజనుల కష్టనష్టాలు గమనించి వక్కపరిచే జిల్లాలేబరు ఉద్యోగి ఒక్క కడపజిల్లాలోనే లేదని కలెక్టరుగారు చెప్పారు. గవర్నరుగారు ఈవిషయం మైకనుకొంటామన్నారు. తర్వాత చెప్పులు కుట్టేవానికో రూపాయి కూలీడబ్బు గమ వచ్చిందంగా ఒకబ్రాహ్మణ గవర్నరుగారి మెడలో దండవేసి దర్శనపెట్టింది. గవర్నరుగారికి పట్టరాని సంతోషం కలిగింది. ఆపైన గవర్నరుగారు సకాలానికి ముద్దనూరు వచ్చారు.

నవీన విద్యా ఉపాధ్యాయ శిక్షణాలయం

గాడిచర్లవారి అధ్వర్యాన ప్రారంభోత్సవం

పొన్నూరు, డిసెంబరు 15: మద్రాసు ప్రభుత్వమువారు వినయాశ్రమములో నిర్వహింపబూనుకొన్న నవీన విద్యాఉపాధ్యాయ శిక్షణాలయ ప్రారంభోత్సవము శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి చే యీ 13 వ తేదీ సాయంత్రము జరుపబడెను.

వినయాశ్రమమువారు ఏర్పాటుచేసిన రసాయనశాల ప్రారంభోత్సవము శ్రీవున్నవ లక్ష్మీనారాయణగారిచే జరుపబడెను.

కస్తూరిబా ప్రసూతివైద్యాలయప్రారంభోత్సవము డా॥ శ్రీ అమంచర్ల వెంకటచలపతిరావుగారు జరిపిరి.

సాయంత్రము మూలవ్యాభాగ్‌లో శ్రీ వున్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను.

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు ఆశ్రమములో యీ సంవత్సరము నిర్వహించిన పనుల నివేదిక చదివిరి.

గాడిచర్ల హరిసర్వోత్తమరావు, లింగం రాజగోపాలరావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, వున్నవ లక్ష్మీనారాయణ పంతులుగార్లు నవీన విద్యాదర్శములు, గ్రామాభివృద్ధిసిద్ధాంతము, గ్రామ స్వయంపోషక విధానము, గ్రామస్వరాజ్యమును గూర్చి వుపన్యసించిరి. ఆశ్రమ కట్టడములు నిర్మించిన పనివారలకు ఖాదీవస్త్రములు పంచిపెట్టారు.

ప్రతిసంవత్సరము మహాత్మాగాంధిగారికి పంపుచున్న ఖాదీ మధుపర్కములను యీ సంవత్సరము శ్రీ వున్నవ లక్ష్మీనారాయణ పంతులుగారి ద్వారా పంపతీర్థానించుకొనిరి. కస్తూరిమాత నిమిత్తంతయారైన ఖాదీ చీరను యిచ్చటనే ఒక వేదస్త్రీకి వారిచేతమీద యిచ్చిరి.

మొదట అనుకొన్న ప్రకారం విద్యాశాఖామాత్యులు ఆరోగ్యశాఖామంత్రిగార్లు రాని కారణంచే ప్రారంభోత్సవము లేపైవారు చేసిరి. (స్వ. వి.)

లైసెన్సు లేకుండా బట్టలదిగుమతి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 16: స్థానిక కర్తృకులు స్టీమరులో మూడుబట్టలు దేశపు డెలివరీ చేసుకొంటుండగా సి. ఎ. డి. పోలీసువారు పట్టుకొన్నారు. వీటిల్లో రెండుబేళ్లు వరంగల్లునుంచి లైసెన్సులేకుండా వచ్చాయి ఒకటి పెనమంచి వచ్చింది. వీటిఖరీదు రూ.1800అని అన్నారు. (స్వ. వి.)

200 బస్తాలబియ్యం అక్రమనిల్వ

కాకినాడ, డిసెంబరు 19: ఈపట్టణంలో జగన్నాయకపురంలో వున్న వెంకటేశ్వర రైసుమిల్లులో 200బస్తాల బియ్యం అక్రమంగా నిల్వచేయబడి వున్నందున నిన్నసాయంత్రం స్పెషలు పోలీసువారు, ఆమిల్లుకు చెందిన కృష్ణంరాజును అరెస్టు చేసి, పరుగు స్వాధీనం చేసుకొన్నారు. (స్వ. వి.)

ఒంగోలుఫిర్కా అభివృద్ధి సభ

ఒంగోలు, డిశంబరు 16: ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ముదివర్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగినసభలో ఆర్థికాభివృద్ధులు, అవధికౌతులు ఒంగోలు పురోభివృద్ధికి సహాయపడినవారు. ముఖ్యముగా నీటివసతి, పురుగుపాకుల ఆరోగ్యము, విద్యావృద్ధి, విద్య కళాశాలనుగురించి చర్చ జరిగింది. పొగాలు తాము లోనవుతున్న కష్టనష్టాలు యీ ఫిర్కా డెవలప్‌మెంటు శాఖవారు తీర్చదురని ఆశించుచున్నారు. ఫిర్కాలోనున్న గ్రామముల అభివృద్ధికి తగు ప్రణాళిక, అవసరములను పరిచయ తయారగుచున్నది.

రాయచోటిలో హరిజనులకు దేవాలయ ప్రవేశం

రాయచోటి, డిసెంబరు 16: నిన్నను ఈ వూళ్ళో జరిగిన పౌరసభలో ఇక్కడి వీరభద్రస్వామి దేవాలయంలో హరిజనులకు ప్రవేశ మివ్వడానికి తీర్మానించారు. ఆలయం ధర్మకర్తగారు గూడా సమ్మతించారు. ఇక ప్రభుత్వ ఉత్తరువులే తరువాయి. ఈ సభలో డాక్టరు శివా, డాక్టరు తిప్పారెడ్డి, వి. కృష్ణమూర్తి, గోవిందరావు, పాటగొల్ల చంద్రశేఖరరెడ్డిగార్లు పాల్గొన్నారు.

నాగయ్య, సముద్రాల గార్ల కళాసేవ

బెజవాడలో సన్మానం

"త్యాగయ్య" ఫిలింలో త్యాగయ్యగా నటించిన వేమూరి నాగయ్యగారికీ, ఆఫిలింకు మాటలూ, పాటలూవ్రాసిన సముద్రాల వెంకట రాఘవాచార్యగారికీ బెజవాడ పౌరులతరఫున మొన్న 15 వ తేదీన బెజవాడలో సన్మానం జరిగింది. సన్మానసభకు గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు అధ్యక్షత వహించారు. నాగయ్య ఆరాధకార్గరు బెజవాడపత్రికా రచయితల సంఘం తెలుగులిటిల్ థియేటర్, హిందూస్థానీ సంగీతమండలి, కళాపీఠం, అభ్యుదయ రచయిత సంఘం, ఆర్టు థియేటరు, ఆంధ్ర సినీ ఎంప్లాయీస్ అసోసియేషన్ బెజవాడ ఫిలిం ఛేంబరు ఆఫ్ కామర్సు మొదలైన సంస్థలవారు సన్మానపత్రాలు సమర్పించారు.

చు దూరి వెంకటరెడ్డి, బండి బుచ్చయ్య, బెల్లంకొండ రాఘవరావు అన్నవరపు సుబ్బారావు గుప్త, కాంచనపల్లి కనకాంబ, బొడ్డపాటి సీతాబాయి, దంటు శ్రీనివాసశర్మ, పోలవరపు రామచంద్రరావు, అయ్యంకి వెంకటరమణయ్యగార్లు నాగయ్య ఆచార్యగార్ల కళాసేవను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

సన్మానితులు కళాసేవతో ప్రజాసేవకే తమ జీవితాలు అంకితమైనవనీ, ఇకముందు కూడా ఇతోధిక కృషిచేస్తామనీ, అని ఈ మహానగరంలో ఇంతటి పెద్దలు తమను ఇంతగా గౌరవించి సన్మానించినందుకు కృతజ్ఞత తెలిపారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

గుంటూరుజిల్లా కాంగ్రెసు కొత్త అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం జరిగింది తాలూకాలో వివిధప్రాంతములనుండి కాంగ్రెసు వర్కర్లు పాల్గొన్నారు.

పి. వి. ఆర్. స్కూలులో జరిగిన బహిరంగసభకు శ్రీ కోటు జగన్నాథరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ పైడిబోట్ల రామచంద్రరావుగారు 'రంగా' గారి చిత్రపటమును బహిర్గత మొనర్చుతూ, రంగాగారి జీవితసేవనుగూర్చి తెలిపారు.

కొపరాజు అమ్మయ్య, నాగినేని వెంకయ్య, చెళ్ళపల్లి బ్రహ్మణ్యశాస్త్రిగార్లు వుపన్యసించారు. స్వ. వి.

శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘ నివేదిక

రాజమండ్రి, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘమువారు జులై, ఆగస్టు, సెప్టెంబరు మాసములలో చేసిన సేవా వివరములు తెలుపు నివేదిక మా కార్యాలయమున చేరినది. నివేదికలో ఈమూడుమాసముల జమాఖర్చు పట్టికగూడకలదు. దీనులకును, అనాథులకును అన్నము పెట్టుటకు, అంబులిపోసికొను, ప్రత్యుదానము చేసియు, వైద్యసహాయము చేసియు, ఇంకా అనేకవిధముల తోడ్పడియు ఈ సంఘము ప్రశంసనీయమగు సేవ చేయుచున్నది. ఆరోగ్య ప్రచారము, జీవకారుణ్య ప్రచారము చేయుచున్నది. ఈ సంఘమునకు ద్రవ్యసహాయము చేసిన వారందరు అభినందనీయులు. మాద్వారా జైన శ్వేతాంబర సంఘమువారు సంస్థకు 4.500 రూపాయిలు దానముచేసియున్నారు. అందరు ఈ సంస్థకు శక్తివంచనలేకుండా సహాయము చేయదగియున్నది.

400 బస్తాల బియ్యం చాటు రవాణా

గుంటూరు, డిసెంబరు 17: టౌను పోలీసువారు ఈవారంలో పరిసరములనుండి ఇక్కడికి చాటుగా వర్కర్లు లేకుండా రవాణా అవుతున్న 400 బస్తాల బియ్యం పట్టుకొన్నారు. ఈసందర్భంలో కొందరిని అరెస్టుచేశారు.

దొంగనాణాల తయారు

నిజాకోట్, డిసెంబరు 16: ఒత్తిలి గ్రామంలో బళ్ళ వీరభద్రస్వామిగారి డాబాపైన చేప, అర్ధరూపాయి నాణాలు తయారుచేసే అచ్చులు, వాటితో తయారయిన కొన్ని దొంగ నాణాలు దొరికినందున కోటూరు పోలీసువారు ఆ అచ్చులనూ, నాణాలనూ వశపర్చుకొని వీరభద్రస్వామిగారిని అరెస్టుచేసి, జామీను మీద విడిచిపెట్టారు. స్వ. వి.

హిందూపురం సేవామందిరం

హిందూపురం, డిసెంబరు 19: ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి నుండి సేవా మందిరం హరిజన బాలబాలికల మధ్యాహ్న భోజనమునకుగాను మొత్తం 820/- రూపాయల విరాళము చేరినదని స్థానిక సేవామందిరం కార్యనిర్వాహక ధర్మకర్త ఎ. యం. లింగన్నగారు తెలిపారు.

16 రోజుల్లో 1 అం॥ మొదలు 4 అం॥ వరకు ఎత్తుపెరుగగలవని హామీయిచ్చుచున్నాము. మీరు పొట్టగావుంటే, కారణం, మీ దేహములోని 200 వృద్ధిగ్రంథులు పనిచేయకుండుటయే. టాల్సాపైన్ సైంటిఫిక్ సిద్ధం. యీ గ్రంథులను ప్రబోధించి 16 దినములలో మీఎత్తును హెచ్చించును. టాల్సాపైన్ బిళ్లలు, ఇంగ్లండులో ఒక సుప్రసిద్ధ లేబరేటరీలో తయారగును. రోజుకు 2 బిళ్లలు చొ॥న 16 దినములు వాడినచో మీ పెరుగుదల మీకే తెలియగలదు. ఈ అద్భుతమైనఔషధము వేనకవేలమంది జీవితసౌఖ్యములకు కారణమైనది.

టాల్సాపైన్ గ్లాండ్‌పుర్ ప్రతిపాకెట్టుతోను, వూపీ పత్రమగూడ వంపబడును. చౌకరకపు అనుకరణములనిరాకరింపుడు. "టాల్సాపైన్" పేరు చూడుడు.

ఒక ప్యాకెట్టు రు 5/8. తపాలు, ప్యాకేజీఖర్చులు ప్రత్యేకముగా రు 1/- దినదినము వచ్చే వేలకువేల ఆర్డర్లతోపాటు, అనేక యోగ్యతాపత్రములు గూడ మాకు అయాచితముగ వచ్చుచున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS

Distributors;
The British Trading Company,
Licensed Pharmaceutical Dealers and Manufacturers. Dept. No. AT
20, Candy House Mere Weather Road,
Opp. Taj. Bombay.

ఉబ్బసము

"చిత్రకోట్ ఆస్థమా రిలీవింగ్ జాటీ." ఉబ్బసమును ఒక్క మోతాదుతో కుదుర్చును. 7-1-47 పూర్తిమనాడు తీసుకోవలెను. డబ్బు ఇంగ్లీషులో వ్రాయుడు.
Manager, MAHATMA NAGA BABA,
Ayurved Ashram, P. O. CHITRAKOT, U.P

ప్యూమిలెట్

రుచ్యమైన గళరోగనివారిణి
దేవదారు సంబంధమైనది.
ఊపిరితిత్తులను, గొంతుకను అంటురోగములనుండి రక్షించును.

బెంగాల్ కెమికల్ ప్రాడక్టు.

కచేరీపనివారు!
అలసట భోగట్టు కొనుడు.
వ్యాపారపు వందెమంటే, కఠినతరమైన పనియని అర్థము. కనుక శారీరక, మానసిక శక్తులు, అధికతరముగ వ్యయింప బడుతవి. అదనపు శక్తినిచ్చే ఇంధనకౌషధముపై పనివారలాధారపడియుండవలెను. అన్నిదోల్ల పైడ్యుయిందరట్టి మందు పింకోలా అనియే జనాదిత్తరు. St. V.

కుష్ఠు, బొల్లి

మందోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు వివరములకు: యస్. నుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం. తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M

కాశ్మీర్ అన్నిదగ్గుల అమోఘనివారిణి అన్నిచోట్ల దొరకును.
సీసా రు. 1-12-0.
గిరిజా అండ్ కో,
దానవాయిపేట, రాజమండ్రి

ప్రజలకు నచ్చిన సిగరెట్టు

Bears'
ELEPHANT
CIGARETTES
సిగరెట్టు ఒక కానీ

THOMAS BEAR & SONS. LONDON
E/30

కూడబెట్టవద్దు

కూడబెట్టడం స్వార్థమైనపని. అది అస్వాభావికమూ, కృత్రిమమూ అయిన లేమిని కలిగించి, పరులను పెంచివేసి ఇబ్బంది ఏమాత్రమూ పడలేనివారికి బాధ కలిగిస్తుంది ముఖ్యంగా రోజూ కావలసిన 501 సబ్బువంటి ముఖ్యవస్తువులలో.



501 సబ్బులు
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

ఆంధ్ర పంప్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్టమైన తనిముట్లు! పొదుపు సున్నిక! చక్కని పనితనము! అన్నిటిని మన్నిక!! సరసమైన ధర!!!

జలీడు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును ఉంతలోడు బావులలోనుంచి యైనను మంచిగా నీరు తోడుటకు 'ఆంధ్ర పంప్' మాత్రమే రాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెద్దులగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు మంచిగా తోడవచ్చును. రహదారులను నడుపుటకు ప్రతిరోజు కనవ నాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమియు లేవు. సామానులు యావత్తు దృఢమైన స్టీలు యాంగ్లర్నుతోను, పాస్టింగుతోను తయారుచేయబడినవి. కాంక్రీటుపేరుతో ఖర్చులు అనవసరము. ఆంధ్ర పంప్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలనుల తొట్టెలను తాటి తొట్టెలనుబట్టి యియ్యబడును. వాలుగుజతలు యెద్దులతో తోడు వాలుగు మోటల నీళ్లు రెండు యెద్దుల తోనే వచ్చును.

మూన్యు పాస్ కంపెనీ,

మైసెందు మెషీనరీ మాన్యుఫాక్చరింగు సర్వీసు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

బి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. & సన్సు, పార్కురోడు, బెజవాడ.

కురుపులను త్వరగా మాన్పుకొండి

చీముపట్టి బాధకరమైనకురుపులు బాగుపడుటకు వాడుచున్నారు:— వాటిని శుభ్రపరిచి, హాటిమాన్ సబ్బు Cuticura Soap తోను కడిగి కూటికూరి ఆయింటు మెంటు Cuticura Ointment కురుపుపై రాయుడు.

కూటికూరి ఆయింటు మెంటు

CUTICURA OINTMENT

"మీ దంతవైద్యుని చూడండి మీ దంతములగురించి తెలిసికొనండి"

మీ దంత వైద్యుని చూడండి, మీదంతములగురించి తెలిసికొనండి. నీం టూత్ పేస్టు వాడినతరువాత కలుగు హాయిదనమును గమనించండి నీం టూత్ పేస్టుయొక్క గుణమునకు అది అందరికి ఆదరణపాత్రమైనది మంచి దంతవైద్యుడు మంచి టూత్ పేస్టు దండగకాదు. దంత వైద్యులకు యిచ్చేడబ్బు ఆదా చేసుకోవడం, టూత్ పేస్టు ఖర్చు తగ్గించడం, పోడిమిలో చేరదు. దంతముల రక్షణకు, నీం టూత్ పేస్టు శ్రేష్ఠమైనది.



Neem

"నీం"

వేపప్రత్యేక గుణములు కలిగిన టూత్ పేస్టు యిది యొక్కటే.

Calcutta Chemical.

COPYRIGHT, CALCUTTA CHEMICAL J.H.2

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు పక్క సంతత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమును కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే మీ కార్డుమీద మీయొక్క అడ్రెసు, ఏదోక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాపరిశోధనాగారం మీకు రాసున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభిమవుతుందో? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, పతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా స్త్రీత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వళ సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పారలాకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలనదే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైనదీ. ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.



అన్నిసదుపాయములు గ్రేడైనవి. మేలురకం గోధుమలు, పెన్సు, గ్లాకోను, పాలనుండి తయారుచేయబడినవి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St., G. T., Madras.

గ్రామ పునరుద్ధరణ

పిర్కా గృహ పరిశ్రమోద్యోగుల నియామకం

మదరాసు, డిసెంబరు 19: మదరాసు ప్రభుత్వ గ్రామ పునరుద్ధరణ ప్రణాళిక నమలు జరుపుటకు ఉత్తర జిల్లాలలో 13 దక్షిణజిల్లాలలో 13 మదరాసు నగరంలో 2 ఏజన్సీలలో 2 పిర్కా గృహపరిశ్రమల ఆఫీసరులను ప్రభుత్వంవారు నియమించిరి. సమగ్ర ఖాదీ ప్రణాళికను అమలు జరిపే పిర్కాల దేశీయ ఇతర పిర్కాలందును గృహపరిశ్రమల అభివృద్ధికి పీఠ తగు కృషి చేయుదురు. ఖద్దరు పథకమందు అనుభవం గలవారు దేశీయోద్యమ త్యాగంచేసిన వారు ఈపనులకు నియమింపబడిరి. తెలుగు ప్రాంతాలవారికి వినయాశ్రమంలోను అరవ ప్రాంతంవారికి చిదంబరంలో ఒక శెలశిక్షణ మొసంగబడును. ఈ దినువరీతి నియామకములు జరిగినవి:— పెందుర్తి (విశాఖజిల్లా) శ్రీ పిల్లుట్ల కృష్ణమూర్తిగారు బి. ఏ., మాడుగుల (విశాఖమన్యం) శ్రీ భమిడిపాటి దీక్షితులుగారు పోలవరం (గోదావరిమన్యం) చేబియ్యం సోమయ్యగారు—దెందులూరు (పశ్చిమగోదావరి) శ్రీ ఉప్పులూరి రామశాస్త్రిగారు—బెజవాడ నగరం గజపతిగారు ఎం. ఎస్. సి—బెజవాడ రూరలు, కె. ఎల్. ఎస్. శాస్త్రిగారు-ఒంగోలు, పెద్దిగట్ల రామచంద్రరావుగారు బి, ఎ. బి. ఎల్—కణుపూరు (నెల్లూరు జి) పోలవరపు గోవిందరావుగారు—నగరి (చిత్తూరు) వీరబల్లి రామానుజంగారు హిందుపూరు (అనంతపురం) తానప్పగారు బి. ఎ. — ప్రొద్దుటూరు (కడప) మధ్వ మునిరావుగారు. ఆలూరు (బళ్లారి) భీమసేనాచారిగారు— కర్నూలు పిర్కా రామకృష్ణరెడ్డిగారు— మదరాసునగరం యడల్లి సత్యనారాయణగారు, ఎస్. చంద్రశేఖర మదల్యారు.

దేవలపు మెంటు ఆస్పెటలు కమిషనరు టి. వి. రాఘవరావుగారు 19 20 తేదీలందు ఏలూరు, 21, 22 తేదీలందు బెజవాడ, 23, 24 మచిలీపట్నము పిర్కాలందు సంచారంచేసి 25 మదరాసు వత్తురు.

సెల్లిమర్ల జనుము మిల్లుల కార్మికతగవు పరిష్కరింప కలెక్టరుజి అర్జుడికేటరుగ నియమింపబడిరి.

మరి ఏడు కేంద్రాలలో అమలు జరిగే సూచన

చెన్నపురి, డిసెంబరు 17: ఇ తరకూ మద్రాసు రాష్ట్రంలో 27 పిర్కాలలో ప్రవేశపెట్టబడిన గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని; ఖాదీ ప్రణాళిక అమలులో వున్న ఏడు కేంద్రాలలో కూడా ప్రవేశపెడతారని నేడు మదరాసు ప్రభుత్వము ప్రకటించింది.

మలేరియా నివారణ

ఉపసంఘ నియామకం

గోదావరి విశాఖ జిల్లాల మన్యప్రాంతములందును, మదరాసు బిస్సా పరిహద్దులందును మలేరియా బాధ నివారించి, యెక్కువ నేలసాగుచేయించుటకు తగు కార్యవిధానం సూచింప మదరాసు ప్రభుత్వంవారు ఒక ఉపసంఘమును నియమించిరి. ఎ. రామకృష్ణ ఐ. సి. ఎస్. గారు అధ్యక్షులు, ఏడ్గురు యికర ఉద్యోగులతోపాటు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, డా॥ పి. మూర్తిగార్లు సభ్యులుగా నుందురు. కమిటీ విశాఖపట్నంలోను, రాజమండ్రిలోను సమావేశమగును.

ప్యారీ కంపెనీ ఉద్యోగుల సమ్మె

చెన్నపురి, డిసెంబరు 20: పారీఅండ్ కంపెనీ ఉద్యోగులు సుమారు 400 మంది నేడు సమ్మె ఆరంభించారు. సమ్మె నోటీసును డిసెంబరు 8 వ తేదీని యిచ్చినప్పటికి ఇంతవరకూ కంపెనీ అధికారుల నుంచి సమాధానం రానందువల్ల నిన్న సాయంకాలం కమర్షియల్ ఎంప్లాయీస్ ఎసోసియేషన్ సభ్యులైన పారీ కంపెనీ ఉద్యోగులు సమావేశమై నేటినుంచి సమ్మెను ప్రారంభించడానికి నిశ్చయించారు. ఎసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గిరిగారిని కలుసుకున్నారు రాయబారాలు ఇంకా సాగుతున్నాయి.

నెల్లూరు వరద బాధితులకు రు 7,000 ప్రభుత్వ సహాయం

చెన్నపురి, డిసెంబరు 20: నెల్లూరులో ఇటీవల వరదలవల్ల నష్టపడినవారి సహాయం నిమిత్తం మద్రాసు ప్రభుత్వం మళ్లీ రు 7,000 గ్రాంటుచేసింది. ఇదివరలో ఒకసారి రు 2,000 మరొకసారి రు 3,000 ఇచ్చారు.

వంటచెరకు కేటాయింపు సమగ్రతగ్గింపు

చెన్నపురి, డిసెంబరు 20: పరిపాలనా ఇబ్బందుల మూలంగా చాలీంత వంటచెరకు మద్రాసు నగరానికి చేరనందువల్ల జనవరినెల మొదటి రెండు వారాలలోనూ వంటచెరకు రేషన్లను సగంమాత్రమే యివ్వగలరని మద్రాసు ప్రభుత్వం నేడు తెలియచేసింది.

ఆంధ్రమహాసభ

చన్నపురి ఆహ్వాన సంఘం

ఆంధ్రమహాసభ చన్నపురిశాఖ కార్యకర్తల సమావేశము శుక్రవారం సాయంకాలం కె. అప్పారావుగారి అధ్యక్షతను జరిగినపుడు జనవరిలో శాసనసభా సమావేశమగుచుండు మదరాసులో ప్రత్యేక ఆంధ్ర మహాసభ సమావేశం జరుపుటకు ఆహ్వాన సంఘమేర్పడెను. జిల్లాసభ కార్యవర్గ సభ్యులేకాక సభకువచ్చిన యితరులను బయట పెద్దలను చేర్చి ఆహ్వాన సంఘం ఏర్పరచినాక, దాని కార్యవర్గపు ఎన్నిక తర్వాత జరుపుటకు నిశ్చయించబడెను.

కాంగ్రెసు పెద్దల చర్య నిరసనం

ఢిల్లీలో జరిగిన భాషాప్రయుక్త రాష్ట్ర నిమయిక మహాసభయందు కాంగ్రెస్ పెద్దలే కొందరు, ఇండియాను భాషలను బట్టి రాష్ట్రవిభజనకు విరుద్ధంగా ప్రవర్తించుటగాంచి యీసభవారు ఆశ్చర్యపడుచు పరిహద్దుల నిర్ణయ సంఘం నియమించు తీర్మానం రాజ్యాంగపరిషత్తు సభలో నామోదింపబడునట్లు ఆంధ్రసభ్యులు పాటుబడవలెననియు, కాంగ్రెసు నాయకులు ఎన్నికల ప్రణాళికయందు చేసిన వాగ్దానం యీ అనుకూలతరుణమున నెల్లించవలెననియు కోరుచు తీర్మానించబడెను.

కొత్తపల్లి లక్ష్మయ్యగారి అస్వస్థత

దాదాపు పాతిక సంవత్సరాలు ఆంధ్ర నాటక కళాసేవకూ, నాటక కళాపరిషత్తు సేవకూ జీవితం ధారపోసిన శ్రీ కొత్తపల్లి లక్ష్మయ్యగారు, ఉబ్బసంతో, మంచం పట్టి చాలా బాధపడుచున్నారనీ, నాటక కళాపరిషత్తువారూ, నాటక కళాభిమానులూ వారికి ధన సహాయం చేయవలసిన బాధ్యతనూ, ఆవశ్యకతను గుర్తించాలనీ అతిథి సూర్యనారాయణమూర్తి, కొండూరి నరసింహంగారలు విన్నవిస్తున్నారు.

మిల్లు వస్త్రాల రేషను

జనవరినుండి అమలు జరుగును

మదరాసు, డిశంబరు 21: మిల్లువస్త్రాల రేషను పద్ధతి జనవరి 1 వ తేదీనుండి మదరాసు నగరంలో అమలుజరుపబడునని రూఢిగా తెలియుచున్నది. ఇతరవూర్లలో రేషనుకార్డులు తయారుకానంతవరకు అమలు జరుపబడును పెద్దవారికి సాలుకి 5 గజాలు, పిల్లలకు (2 సం॥ లు పైవారికి) 2 గజాలు రేషను నిర్ణయించిరి.

బొంబాయిలో యీవారం జరిగిన రాష్ట్రీయ టెక్స్టయిలు కమిషనరుల సభయందు అన్నిరాష్ట్రాలకు ఒకరీతి వస్త్రాల రేషను కొలత యుండాలని నిశ్చయించినట్లు మదరాసు టెక్సమిషనరుగారు తెలిపిరి. ఇందువల్ల మదరాసునకు లాభించును. చేనేత వస్త్రాల ధర కంట్రోలుచేయు అధికారం రాష్ట్రీయ ప్రభుత్వాలకు విడచిరి.

బ్రెడ్ రేషను

డిశంబరు 15 నుండి బియ్యం రేషను భాగం 8 నుండి 10 అం. లకు పెంచినపుడు, మిగిలిన రేషను భాగము 2 అం. గోధుమ లూకవారం, మొక్కజొన్నలూకవారం తీసుకోవచ్చని ప్రభుత్వంవారు లోగడ ప్రకటించియుండిరి. ఈ నియమం బ్రెడ్డు రేషనుకి వర్తించదని, బ్రెడ్డు ప్రతివారం తీసుకోవచ్చని ప్రభుత్వంవారొక ప్రకటన గావించిరి.

దేవాలయ ప్రవేశం

చన్నరాష్ట్రంలో పెక్కు దేవాలయములు హరిజనులకు తెరువబడినందునను, ప్రజలంతా కోరుచున్నందునను, మిగిలిన దేవాలయము లన్నింటియందుగూడ హరిజన ప్రవేశమునకు అనుమతించునట్టి శాసనము తయారుచేసి ఈనెల 27 వ తేదీన జరుగు మంత్రివర్గ సమావేశమునందు చర్చించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు తెలియుచున్నది.

క్రమమును నెలవలందు మదరాసునుండి మధురకు స్పెషలురైళ్ళు నడిపింతురు.

మదరాసు మ్యూజియంలో వచ్చేపక్షం దినములు అరికమేడునందు దొరికిన ప్రాచీనవస్తువులు ప్రదర్శింతురు. 1, 2 శతాబ్దులందు ఇండియా-రోమను సామ్రాజ్యాల వర్తక చిహ్నము లిందుగలవు.

గవర్నరు భవనంలో యం. యల్. ఏ. లకు వసతి

చెన్నపురి, డిసెంబరు 20: జనవరిలో జరగబోయే శాసనసభా సమావేశానికి రానున్న యం. యల్. ఏ. లలో సుమారు 70 మందికి మద్రాసు గవర్నరు భవనంలో వసతి ఏర్పాట్లు చెయ్యబోతున్నారట. భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటవుతున్నాయి.

ప్రజలకునాదసౌఖ్యాన్ని ఇచ్చిన త్యాగబ్రహ్మ

చెన్నపురిలో శతాబ్ది వర్ధంతి ఉత్సవాలు

చెన్నపురి, డిసెంబరు 21: భావ, రాగ, తాళాలను మేళవించి తన్మయత్వాన్నీ, భావప్రపంచంలో, సంయతితో సమన్వయ సంగతులతో రసానందాన్నీ, ప్రజాకోటిని తమ సంగీతసాగరంలో తేలియాడించి, మానవసామాన్యమైన అనుభూతులకు ప్రాధాన్యంగా ప్రదర్శించి, వేదాంతోక్తిసూత్రాలను సుకరంగా సూక్ష్మంగా బోధించి, సంగీతాన్ని పరమానందసాధకమైన దివ్యకళగా నిరూపించి, క్రమత్యాగాలను ప్రబోధించి దైవసాన్నిధ్యంపాదడానికి పామరులకు భక్తిప్రచారంచేసి, సంగీతసార్వభౌముడై త్యాగబ్రహ్మగనన్యతెనాడు అట్టి శ్రీత్యాగరాజు శతాబ్ది వర్ధంతి నేడు చెన్నపురి సంగీతపరిషత్తు ఆధ్వర్యాన ప్రారంభమైంది.

శ్రీ త్యాగరాజు ప్రాభవం గురించి కళానిధి శ్రీ టి. వి. సుబ్బారావుగారు గంభీరోపన్యాసం చేశారు. డా॥ యం. రామారావుగారు అధ్యక్షత వహించారు.

వర్ధంతి ఉత్సవాలు మైలాపూరులో శ్రీసుందరేశ్వరాలయంలో జరగుతున్నాయి సంఘ జీవనంతో శాంతి ప్రదమైన సూత్రాలను, సర్వ మతాలసారాన్నీ, మానవాభ్యుదయ హేతువులయే మార్గనిర్దేశాన్నీ తమ సంగీతంలో చొప్పించి శ్రీ త్యాగరాజు ప్రజాకోటికి అఖండసేవ చేశారని డా॥ రామారావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు.

కర్ణాట సంప్రదాయ సంగీతం పుట్టుపూర్వోత్తరాలను గురించి విపులంగా ప్రసంగించి, శ్రీత్యాగరాజులకు మార్గదర్శకులు కర్ణాట సంప్రదాయ నిరూపకులైన శ్రీ పురందరదాసు అని చెప్పారు. కాని శ్రీ త్యాగరాజులు స్వతంత్ర మార్గాన్ని అవలంబించి కాలానుగుణ్యంగా ప్రాతి కీర్తనల సంప్రదాయంలో విప్లవం తెచ్చారు.

శ్రీ త్యాగరాజుల కృతులు దాక్షిణాత్యులకు చిరస్థాయిగా నెయ్యడం కోసం దేశంలోని సంగీత విద్వాంసులందరి సహాయంతోనూ సాధ్యమైనంతవరకూ కృతులన్నిటినీ చేర్చి స్వరాలతోనూ ప్రచురించాలని సంగీతపరిషత్తు యత్నిస్తున్నదని డా॥ రామారావుగారు చెప్పారు.

కళానిధి శ్రీ సి. వి. సుబ్బారావుగారు ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

భావంలోను, రాగతాళాలలోను ప్రజాసామాన్యం హృదయాన్ని చూరగొనగలగటమే శ్రీ త్యాగరాజుల సంగీతంలోని ప్రత్యేకత. ఆకీర్తనలలో స్వర మాధుర్యం అన్యవస్తువు లయ విన్యాసాన్ని కప్పిపుచ్చుతుంది. కీర్తనలప్రజ ప్రకృతి, నిరాడంబరమై విచిత్రరూపాలతో విలసిల్లే లయవిన్యాసం, వానిని ప్రజల హృదయాలను ఆకర్షింపచేశాయి

శ్రీ త్యాగరాజు అత్యుత్తమ కవీంద్రులు. వారి దేశీయప్రయోగాలు సహజమైనవి. రసపోషణ అసామాన్యమైనది.

శ్రీ త్యాగరాజు కీర్తనలు, భావాలో, భావంలో, రాగంలో పండిత పామరులందరినీ మెప్పింపగలవు.

శ్రీ త్యాగరాజు సుమారు 260 రాగాలలో కీర్తనలు రచించారు. వారి కీర్తనలలో ఏకీర్తనా మరొక కీర్తనను పోలియుండదు. ఏ రాగసంచారంలో ఆ రాగకళే వుంటుంది. నూతనంగా సృష్టించిన స్వరాలసంఖ్యను బట్టి శ్రీ త్యాగరాజు సంగీతసార్వభౌముడైనాడు. సాహిత్యంలోనేగాక, సంగీతంలోకూడా "ద్రాక్షరస నవరసయుత" మైనవి శ్రీత్యాగరాజు కీర్తనలు. భావరాగాలలో ఇట్టి మేళవింపు అపూర్వం. జంత్రయుతమైన కీర్తనవల్ల ఎంత రసానందం లభ్యమవుతుందో గాత్రంవల్ల కూడా అంత రసానందం లభ్యమవుతుంది.

సంగీతాభ్యుదయానికీ, నిజానందోత్కర్షకూ భక్తితో శ్రీత్యాగరాజు కీర్తనలను మనం భజించాలి.

శ్రీత్యాగరాజ శత వార్షికోత్సవం

శ్రీత్యాగరాజ శత వార్షికోత్సవము సందర్భమున శ్రీ రాజా ఇ. వి. ఆర్. ఎస్. ప్రకాశరావు బహద్దరు జమీందారుగారు అన్నవరము ఆంధ్రగాన కళాపరిషత్తు వారికి రూ. 1,116/- విశేషముగా యిచ్చియున్నారనియు, సదరు శత వార్షికోత్సవము జనవరి 11 మొదలు 15 వరకు రాజమండ్రిలో జరుపుటకు సెలిబ్రేషను కమిటి కూడినట్లుగానూ శ్రీ గౌతమి విద్యాపీఠము వారు తెలియచేయుచున్నారు. స్వ. వి.

ధాన్యాలదిగుమతి

చెన్నపురి, డిసెంబరు 19: మైసూరు సంస్థానానికి నిర్గమింపబడిన 1,869 టన్నుల బియ్యం బ్రెజిల్‌నుంచి నేడు మదరాసు ఓడరేవు చేరింది.

మదరాసు రాష్ట్రానికీ, తిరువాన్కూరూ కలిసి 650 టన్నుల గోధుమపిండి కూడా నేడు చేరింది.

చిగుళ్లనుండి నెత్తురుకొంట

పయోరియా అను దంతవ్యాధికి ప్రారంభ చిహ్నము. చీముబొట్లు, నీరువూగట, దుర్వాసన, చివరకు పండ్లుకదలటలోనికి దింపును. చీమునందలి క్రిములు శరీరములో కలిసి, తలనొప్పి, కడుపు నొప్పి, కీళ్ల నొప్పులు, బలహీనత మున్నగు జబ్బులను కలుగజేయును. సైగాల్ గమ్ సొల్యూషన్ పండ్ల జబ్బులకు సుప్రసిద్ధులైన వైద్యులచేత రుజువు చేయబడిన శాస్త్రీయ చికిత్స. వెల రు. 2/-

అప్పా అండ్ కో, మదరాసు.

ఉజ్వలమైన సతీత్వము

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

గర్భశయరోగ నివారిణి.

అరుణ ఋతు దోషములను పోగొట్టి పరిపూర్ణ స్త్రీత్వమును ప్రసాదించగల స్వయం సంపూర్ణ మగు ఔషధము. అట్టి దానిని విడువక సేవించినట్లయితే, మిమ్ము ఆరోగ్యవంతులను జేయుటయేగాక, మీ జీవన పరమావధి యగు అమందానందమును తప్పక యొసగును.

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్

టి-నగర్.... మద్రాసు.

FASTRPNS 378.



లింకాల్ సూపర్‌బ్రష్

ప్రాడక్టు

ఇండియా, బర్మా, సిలోన్, ఆఫ్రికాలకు సోల్ ఏజంట్లు:

ఈస్టర్న్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్

8 చిత్తరంజన్ ఆవెన్యూ, కలకత్తా.

మద్రాసుకు ఏజంట్లు:

జూపిటర్ యెంటర్‌ప్రయిజెస్,

61, కలవచెట్టి స్ట్రీట్, చింతాద్రిపేట,

మదరాసు.

ఉబ్బసం మందు

చిత్రకోట ఆస్తమా స్పెసిఫిక్

(రిజిష్టర్డు అనలైనది)

7-1-47 పూర్తిమనాడు ఒక్కమోతాదు పుచ్చుకొన్న ఉబ్బసం పూర్తిగా నయమగును. డాక్టరు ఇంగ్లీషులో వ్రాయుడు. Kr. Badri Nath Singh, Shubh Chintak Karyalaya, CHITRAKOT, Dist. BANDA.

ఆరోగ్యసుధ

సమస్త మేహ సెగసవాయువ్యాధులకు

తులము 1 కి॥ రు 6-0-0 లు

స్త్రీ సుధ

స్త్రీలయొక్క సమస్తవ్యాధులకు

తులము 1 కి॥ రు 4-0-0 లు

బాల సుధ

బాలురయొక్క సమస్తవ్యాధులకు

50 మాత్రలు రు 1-0-0

డాక్టర్, శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.

రాజమండ్రి (M.S.M.R.Y.)

అనుభవ హెూమోపతి వైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు, అనుభవ శస్త్రచికిత్సలు వ్రాయబడినవి. ఈ గ్రంథ సహాయముచే ప్రతివారు వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. ఇయ్యది హోమోపతి వైద్య కళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 5/-లు. ద్వితీయముద్రణము.

కొద్ది ప్రతులుమాత్రమే గలవు.

హెూమోపతి మెడికల్ హాల్,

కింతాడ కోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

రేషనింగు నిబంధనలు

మీకు తెలుసునా

రేషను కార్డులో, అర్హంగా వున్న వారికోసమే రేషను పుచ్చుకోవాలి.

మనుష్యులు యెక్కువగాని తక్కువగాని అయితే, అధికారులకు తెలియజేయాలి.

రేషనింగువల్ల న్యాయమైన పంపకం తప్పక జరుగును.

రేషనింగువల్ల అధిక లాభాలు చేసుకోవడం, అక్రమ వ్యాపారము తొలగును.

ఇందువల్ల మీకు స్వయంసహాయము కల్గును; ఇతరులకు సహాయపడినవారగుదురు.

మదరాసు ప్రభుత్వ సమాచార ప్రచురణశాఖ

డైరెక్టరు ప్రకటన

MGR 19-12